| 110 Mts. Hurdles | K. Bhavani Sankara Rao | M. Anthony |
| 400 Mts. Hurdles | K, Bhavani Sankara Rao | N. Subba Reddy |
| Long Jump | K. Bhavani Sankara Rao | V. Raghunathan |
| Hop Step & Jump | T. L. Prakasa Rao | V. Raghunathan |
| High Jump | K. Bhavani Sankara Rao | V. Raghunathan |
| Pole Vault | K. Bhavani Sankara Rao | B. C. Manohar |
| Shot Put | B. C. Manohar | C. Bala Mohan Reddy |
| Javelin | C. Bala Mohan Reddy | P. Bhimeswara Rao |
| Discus | B. C. Manohar | P. Madhukar |
| Hammer | N. Subba Reddy | B. C. Manohar. |
| 4 × 100 Mts. Relay | K. Bhavani Sankara Rao & Team | V. Raghunathan & Team |
| 4 × 400 Mts. Relay | K. Bhavani Sankara Rao & Team | V. Raghunathan & Team |
| 4 × 100 Mts. Open Relay | S. R. R. & C. V. R. Govt College, Vijayawada. | Andhra Loyola College. |

Senior Champion : K. BHAVANI SANKARA RAO

## JUNIORS

| Event | 1st Place | 2nd Place |
|---|---|---|
| 100 Mts. Race | M. V. Rama Rao | J. Mastan Rao |
| 200 Mts. Race | M. V. Rama Rao | D. Manikya Rao |
| 400 Mts. Race | M. V. Rama Rao | J. Mastan Rao |
| 110 Mts. Hurdles | D. Manikya Rao | M. V. Rama Rao |
| Long Jump | D. Manikya Rao | B. Krupanandam |
| High Jump | D. Manikya Rao | L. George Peter & Y. W. Francis Shoury |
| Pole Vault | J. Mastan Rao | K. Prasada Rao |
| Shot Put | G. Ambe Rao | B. Krupanandam |
| 4 × 100 Mts. Relay | G. Ambe Rao & Team | M. V. Rama Rao & Team |

Junior Champion : D. MANIKYA RAO

## SUB-JUNIORS

| Event | 1st Place | 2nd Place |
|---|---|---|
| 100 Mts. Race | M. Mohana Rao | G. Rama Bhadra Rao |
| Long Jump | K. Mangapati | M. Mohana Rao |
| Sack Race | V. Venkateswara Rao | M. Mohana Rao |
| Three Legged Race | K. Mangapati & G. Rama Bhadra Rao | M. Mohana Rao & K. Kamalakara Rao |
| Cricket Ball Throw | K. Mangapati | G. Rama Bhadra Rao |
| 4 × 50 Mts. Shuttle Relay | K. Kamalakara Rao & Team | A. Appa Rao & Team |

Sub-Junior Champion : K. MANGAPATI

## STAFF GAMES

| Event | 1st Place | 2nd Place |
|---|---|---|
| 100 Mts. Race | Sri G. Bullaiah | Sri K. Negeswara Rao |
| Slow Cycling | E. S. R. Prasad | Sri K. Subbaiah |

## COMMON EVENTS

| Event | 1st Place | 2nd Place |
|---|---|---|
| Tug of war | Principal's Team | Students Team |
| Obstacle Race | N. Subba Reddy | B. Adinarayana |
| Sack Fight | M. Chinnapa Reddy | P. Subba Rao |
| Musical Chairs (Guests) | P. Chalapati Rao | Ramachandra Rao |
| Musical Chairs (Students) | P. Narasimha Rao | P. Satyanarayana |
| Fancy Dress | J. Sundara Rao & C. V. S. Narasimha Raju | S. B. S. Kumar |
| 100 Mts. Race (Old Boys) | Ch. Rama Rao | A. Bhavani Prasad |
| 100 Mts. Race (College attenders) | B. Joji | K. Rama Rao |
| 100 Mts. Race (Hostel attenders) | Appalakonda | N. C. Francis |
| 100 Mts. Race (Building workers) | Subba Rao | P. Kutumba Rao |







# Annual Sports 1965

The President, Dr. S. Govindarajulu, declares the Sports Meet closed.







S. Madhusudhana Reddy & P. Madhukar
Tennis Finalists - "C" Zone



K. Bhavani Sankar, III B. Sc.
College General Captain and Athletic Champion.



College Orchestra

# COLLEGE CELEBRITIES



D. Manikya Rao
College Junior Champion



M. A. Sekhar & D. N. Kamat
Inter Collegiate Table Tennis Finalists - Andhra University.

# TELUGU SECTION

## CONTENTS


| | | | Page |
|---|---|---|---|
| ఆనంద డిండిమము | — | K. Purnachandra Rao, B. A., B. O. L., (Telugu Dept.) | 1 |
| శ్రీ పదములు | — | V. Sriramamoorthy, B. A., (Telugu Dept.) | 4 |
| అక్షరాంజలి | — | V. Narayana Reddy, P. U. C. | 6 |
| ఉత్తిష్ఠ ! నరశార్దూల ! | — | V. Prabhakara Choudary, II B.Sc. | 7 |
| అగ్నికీల | — | T. Bhaskara Rao, I B. Sc. | 8 |
| "మన ప్రాచీన విద్యాసంస్థలు" | — | G. Sooryaprakasa Rao, II B.Sc. | 10 |
| పరిస్థితులు | — | V. Siva Prasad, P. U. C. | 13 |
| ఎండిన బ్రతుకు | — | T. Bhaskara Rao, I B. Sc. | 20 |
| దేశం కోసం | — | A. Sarath Babu, II B. Sc. | 26 |
| "విషవలయం" | — | A. V. B., III B. Sc. | 29 |
| అమరప్రేమ | — | T. Subba Rao, I B. Sc. | 35 |
| भारत की जवाहर ज्योति | — | A. Rama Krishna Rao, I B. Sc. | 1 |
| श्रृंगनादम | — | N. Sreenivasacharyulu, II B. Sc. | 2 |
| हमारा भारत | — | P. L. N. Sastry, II B. Com. | 3 |
| गजल | — | Dhanapath Raj Mehta, II B. Sc. | 4 |
| चिडियाँ | — | K. Hanumantha Rao, I B. Sc. | 5 |
| हमारा देश | — | M. Siva Rama Krishna, P. U. C. | 6 |
| विश्व शाँति | — | V. Arun Kumar, II B Sc. | 7 |
| भारत के जवाहर | — | B. S. Ranade, P. U. C. | 9 |

# CONTENTS


| | | Page |
|---|---|---|
| ఆనంద డిండిమము | — K. Purnachandra Rao, B. A., B. O. L., (Telugu Dept.) | 1 |
| శ్రీ పదములు | — V. Sriramamoorthy, B. A., (Telugu Dept.) | 4 |
| అక్షరాంజలి | — V. Narayana Reddy, P. U. C. | 6 |
| ఉత్తిష్ఠ ! నరశార్దూల ! | — V. Prabhakara Choudary, II B.Sc. | 7 |
| అగ్నికీల | — T. Bhaskara Rao, I B. Sc. | 8 |
| "మన ప్రాచీన విద్యాసంస్థలు" | — G. Sooryaprakasa Rao, II B.Sc. | 10 |
| పరిస్థితులు | — V. Siva Prasad, P. U. C. | 13 |
| ఎండిన బ్రతుకు | — T. Bhaskara Rao, I B. Sc. | 20 |
| దేశం కోసం | — A. Sarath Babu, II B. Sc. | 26 |
| "విషవలయం" | — A. V. B., III B. Sc. | 29 |
| అమరప్రేమ | — T. Subba Rao, I B. Sc. | 35 |

| | | |
|---|---|---|
| भारत की जवाहर ज्योति | — A. Rama Krishna Rao, I B. Sc. | 1 |
| श्रृंगनादम | — N. Sreenivasacharyulu, II B. Sc. | 2 |
| हमारा भारत | — P. L. N. Sastry, II B. Com. | 3 |
| गजल | — Dhanapath Raj Mehta, II B. Sc. | 4 |
| चिडियाँ | — K. Hanumantha Rao, I B. Sc. | 5 |
| हमारा देश | — M. Siva Rama Krishna, P. U. C. | 6 |
| विश्व शाँति | — V. Arun Kumar, II B Sc. | 7 |
| भारत के जवाहर | — B. S. Ranade, P. U. C. | 9 |

# ఆనంద డిండిమము

శ్రీ కాపూరి పూర్ణచంద్రరావు
(ఆంధ్రశాఖ)

శాస్త్రములు విపినంబులు శబ్దజాల
మైంద్రజాలంబు మతి విభ్రమాకరంబు
తన్ను దాఁ జూచుకొనఁగ శాస్త్రములఁ జేరఁ
దికమకలు గాక ఎటు కడతేరగలఁడు?

నరుని నజ్ఞాన సర్పంబు కఱచెనేని
తత్వ విజ్ఞానమను నౌషధంబు దక్క
నయముసేయఁగలేవు మంత్రములు, వేద
శాస్త్రసంచయం బౌషధ సంచయంబు!

భవము నొందుట జరాభరము నొందుట పరా
        భవము నొందుటయుఁ దప్పనివి యగుట
బలవంత మగుటయు బక్కచిక్కుటయు, స
        మ్మానంబు వడయుట మ్లానపడుట
కులములో నెచ్చుతగ్గులకు లోనగుటయు
        శైశవాదులతోడ సాగుటయును
వివిధ రోగంబుల కవసథంబగుటయు
        మరణంబు తుదకు సంప్రాప్తమగుట
తెలియు మిట్టివెల్ల దేహస్వభావంబు
శై శరీరమంద యవతరించి
మధ్యలోన మనల మరపించి మరపించి
అంతరించు దేహ మంతరింప!

నాది నేననుటకుఁ బాదైన దేహంబు
మజ్జతోడ నస్థి మాంసములను
చర్మ రక్త ధాతు సమ్మిశ్రమునఁ జేసి
యవయవములతోడ నవతరించె.

గగన మగ్ని భూమి గాలియు నుదకంబు
పంచభూతములనఁ బఱగుచుండు
ధాతుసప్తకంబు భూతపంచకమును
కలిసి దేహమనఁగ వెలయుచుండు.

పంచభూతములను బరమాణువులు జేరి
మనము కష్టసుఖము లనుభవింపఁ
జాలునట్టి అయిదు జ్ఞానేంద్రియంబులై
తెలియ మనకు సూక్ష్మదేహమయ్యె !

స్థూల మొకటి యంచు సూక్ష్మం బొకండంచు
తెలియఁజేసినట్టి దేహములను
వెదకి వెదకి తుదకు విసివియున్నాడను
వీనిలోన మనము లేనె లేము !

తెలివిమాలియుంట దేహమే తానంచు
భ్రమసి మదియుఁ దగులబడుచునుంట
లోకమందు గాంచి చీకాకుపడి తానె
తగులఁబడునటంచుఁ దలచు నరుఁడు.

నిక్కము వచింతు నమ్ము మైంద్రియపదార్థ
విషము కృష్ణసర్పంబుల విషముకంటె
దారుణము; కాటుచే చంపఁదగు నొకండు;
కనినమాత్రన చంపంగఁగల దొకండు !

తేనెపూసిన కత్తి తెలియ మోహంబన్న
          మృత్యుదేవతచేత మెఱయునద్ది
మెఱసినంతనె కనుల్ మిఱుమిట్లు గొల్పును
          మిఱుమిట్లలోఁ దన్నుమఱచు నరుఁడు
మరచినంతనె లోకమర్యాద పాటించి
          తనదు నస్తిత్వమే తలఁపఁబోఁడు
తలపకున్నను గల్పిత ప్రపంచంబును
          నిజమని భావించు నెమ్మనమున
దేహ దార సుతాదుల ధీరుఁడైనఁ
బందితుండైన మోహంబు పాయలేఁడు
పాయకుండిన బంధంబు పాయఁబోదు
పాయఁగల్గిన ముని విష్ణుపదమునందు.

దేహంబులోనుంటఁ దెలియకుంటిమిగాని
          రక్తంబు నోటితోఁ ద్రావఁగలమె ?
కనిపింపకుంటచే, తనివి యబ్బెనుగాని
          తనుపఁగల్గునె మాంసధారణంబు !
తనువంటియుంటచే తల్లడిల్లముగాని
          పుట్టెఁజూచిన భీతి పొందమొక్కొ ?
తనువులో నుంటచే కనిపింపదేగాని
          అస్థిమాలిక లెవ్వఁ దనుమతించు
కావున శరీర మెట్లు నిల్కడవహించు
ఘనత వహియించు నీ వివేకంబు ముందు
జనుఁడు నింద్యపదార్థ పుంజంబునెల్ల
తానెయంచును వాక్రుచ్చు నానలేక !

("వివేకచూడామణి" అనువాదమునుండి)

★

# శ్రీ ప ద ము లు

శ్రీ వాడ్రేవు శ్రీరామమూర్తి
( ఆంధ్రశాఖ )

శ్రీకరు పాదధ్వనియన
నాకతి భయమయ్యేనాడు నమ్మిక లేమిన్
కాకుండిన నీ నాటికి
లోకాతీతాత్మ నన్ను లో గొనకున్నె.

భగవంతుని పరమాత్ముని
తెగనాడుచు వచ్చినట్టి తెంపఱినగుటన్
భగవానుని సేవకులకు
పగవాడ నటంచు దోచె పరికింపంగాన్.

పసిపాపల ఎద లందున
వసియించును మోదమంచు వసరితి నదియున్
విసుగు జనింపగఁ జేసెను
విసుగులు నొక దాదిచేతి విసుగులె యగుటన్.

అన్నియు నను వీ డెనటం
చెన్నేడు నను వీడకుండె నింకేమిటికో
పన్నిదము సరచినట్టుల
వెన్నంటుచు వచ్చుచుండె విభుని పదంబుల్.

అంతలోపల నే నాగి యతనిగాంచి
''వింత వింతల రంగుల వేయుకొఱకు
చెంత నుండెడి కొమ్మను చేతగాల్చు
పంతగాడ''వటంచును పల్కె నతడు.

''చింత నందకు మోయి నా చిన్న కుఱ్ఱ
పంతగాడను నౌదు నీవంతదీర్ప
రంతు నేయకు మైహిక సంతతికిని
అంత కంతకు మించు నా చెంత గాంచు''.

అంచునాతడ పల్కె నానంద మంది
మించు మనమున నాతని నించు కొంటి
పరమునందగ నాతని పదయుగంబు
కరములను నించుకొందు నా కలిమి యదియ.



# అక్షరాంజలి

వి. నారాయణరెడ్డి, P. U. C.

జాతిపితరుని అడుగులజాడ నడిచి
సకల భోగ భాగ్యమ్ములు జారవిడచి
శాంత్యహింసల పాటించి శక్తిమెరయ
భరతజాతికి స్వాతంత్ర్యఫలము నిడితి.

శాంతి ! శాంతి ! యనుచు సకల విశ్వమ్మున
సంచరించి తీవు శాంతిదూత !
పరగ పంచశీల పరమార్థసారమ్ము
జగతి చాటి కీర్తి నెగడితయ్యా !

అట్టి మహనీయ చరితుండవైన నీవు
మమ్ము విడనాడి యేదిక్కు మఱుగుపడితి
దిక్కుమాలిన మము చేరదీసి యింక
కాచి రక్షించువారలు కలరె భువిని.

విమలమౌ నీ కీర్తి అమరలోకముఁదాకి
వెలుగుబాటలు దీర్చె ప్రేమమూర్తి !
సకల విశ్వము నీదు సార్థకనామంబు
స్మరియించు, తరియించు శాంతివీర !
సర్వ భారతజాతి సంస్కృతి చిహ్నమై
వర్ధిల్లినావు పో ! స్వార్థరహిత ?
నీ యాశయములను నెఱనమ్మి లోకమ్ము
గౌరవించును నీతిసారసీల !
ప్రాణ ధన మానముల దేశభక్తినొడ్డి
శత్రువీరుల చండాడి శౌర్యమొప్ప
నీవుపెట్టిన దీపంపు నిండువెలుగు
కాచికొందుము నీయాన కార్యశూర !

పండిత జవహరు నెహ్రూ !
దండిగ మా వందనములు దయగైకొమ్మా
పండిన నీ యనుభవమే
అండగ మా యెదల నిలిపి ఆదృతి గనుమా.

# ఉత్తిష్ఠ నరశార్దూల!

వి. ప్రభాకర చౌదరి
II nd B. Sc., C. B. Z. 1734

ఓ పవిత్ర భారత వీరకుమారా!
చూడవోయీ ఒకసారి వెనుదిరిగి,
కాంచవోయీ దుష్టుల దురాక్రమణ నీ మాతృభూమిపై,
ఆపవోయీ ఆ అత్యాచారమును వేగిరముగ,
అంత మొందింపుమోయీ దురాశా పరుల రాజ్యరక్త పిపాసాజ్వాలలను,
పవిత్ర భారత వీరనారి నీ నుదుట వీరరుధిర తిలకమును
దిద్దితీర్చగ, మానవస్వేచ్ఛను, మాతృ స్వాతంత్ర్యమును
రక్షించంగ, దృఢ దీక్షా నిరతుడవు కమ్మోయీ,
అణగద్రొక్కుమోయీ, యీ కలియుగపు టధర్మమును,
నడిపించవోయీ ధర్మదేవతను నాల్గు పాదములపై,
నిల్పుమోయీ, నీ మాతృభూమిని సుమంగళిగ,
అపుడేనోయీ, నీ జన్మ ధన్యతగాంచునది,
అనుసరింపుమోయీ మన ఆదర్శవీర శిఖామణుల
పవిత్రపుటడుగుజాడల వెల్గులను,
అందుకొనుమోయీ నీ మాతృభూమి శుభాశీస్సులను,
తీర్చుకొనుమోయీ నీ తల్లి ఋణమును,
ఏర్పరుచుమోయీ వెల్గు బాటలను నీ సహోదరులకు,
పూరించుమోయీ విజయశంఖమును,
మ్రోగించుమోయీ జయభేరిని,
రక్షింపుమోయీ నీ మాతృభూమి స్వాతంత్ర్యమును–
ఓ పవిత్ర భారతవీర కుమారా ॥ రక్షింపుమోయీ ॥

# అగ్నికీల

టి. భాస్కరరావు
I. B. Sc. (C. B. Z.) D. No. 1272

పసిడిగిన్నెలో - పాల
బువ్వ కలిపి - మదీయ
తిరస్కృతి పాటిసేయక;
గీతిక లెన్నియో - నాలపించి,

అల చందమామ చెంత
చేరెదమంచు - మది
కవ్వించెడి కథలు - తెలపి;
నా హృదికి గిలిగింత సలిపి;

చిరునవ్వు చిందు - బోసినోట;
కొసరి, కొసరి, తినిపించె
మురిపెముతో - ప్రేమమయి
జన్మప్రసాదిని - మాతృదేవి.
అట్టి తల్లిని—?

విస్మృత: దురహంకారమతినై
ప్రేమశృంఖలముల ద్రెంచి - నెవ్వతో
చూపిన కామలీలలకు-లోలుడనై;
కర్ణకఠోర వాక్కులాడి - కాలతన్నితిన్.

పితృ దేవుడు; కష్టస్వేదముల నేలరాల్చి
సకల సంపదల నాకై గూర్చిపెట్టిన ధన
రాశు లద్దాని; పాద కైంకర్యమున
వెచ్చించి; విలాసినికి – దాసుడైతి

"మాకు లేకున్న – మేము వగువము;
నీ భవిష్యత్ సన్మార్గపథ నిర్మాణ
మునకు దాచుకొమ్ము; భోగముల్
శాశ్వతమా –! కీర్తివిశిష్టతలకన్న– ?"

– అన్న నా తల్లిదండ్రులను ?

అరుణ నేత్రములదాల్చి;– కంపించి
"మీరా–! నాకు బుద్ధిగరపుట– ?" యని
కించపరచి కాలదన్ని; వీధిన్ నెట్టితి
తద్విలాపములు చెవినివినక

భగవాన్ ! నాగతి ఎట్లున్నది–?

దుర్వార, దుర్గంధ– నికృష్ట కష్టుడనైతి
కసరి కొరకొరజూచు – జనులగంటి
హృదిలో నగ్నికీలలు – ప్రజ్వాలింప
నాగతి నెవరికెరిగించి – వేదనతీర్చుకొందు.

ఇప్పుడు–!

ప్రేమతో కబల మిడు తల్లి ఏది–?
లోకజ్ఞానమిచ్చు జనకుడేడి–?
అఖిలలోకములందు – కరుణచూపెడి
మాతాపితరులకన్న మెండగు దైవమేడి–?



# "మన ప్రాచీన విద్యాసంస్థలు"

గొడవర్తి సూర్యప్రకాశరావు, II బి. యస్. సి.

మన పూర్వపు విద్యాపద్ధతి ఇప్పటి విద్యాపద్ధతి కంటె నుత్తమమైనది. కవివతంసులును, మత సంస్కర్తలును, విజ్ఞానశాస్త్రవేత్తలును, బహువిధ కళాప్రపూర్ణులును విలసిల్లుటకు కారణభూతమై, జాతీయాభ్యుదయమునకును, వాఙ్మయవికాసమునకును, దేశీయ పురోభివృద్ధికిని దోడ్పడి, భారతీయ విజ్ఞాన కాంతికిరణములను నలుదెసల ప్రసరింపచేసి, మన కఖండగౌరవ ప్రతిష్ఠలను సముపార్జించిపెట్టిన దగుటచేత నది సంస్తుతిపాత్రమును, చిరస్మరణీయార్హమును గాకపోదు. మన పూర్వకాలపు విద్య, మన దేశచరిత్రను బౌద్ధయుగమున అరంభమైనది. బౌద్ధయుగమునకు పూర్వపు విద్యాసంస్థలనుగురించి మనకు బాగుగ తెలియదు. కాని వేదకాలమున పరిషత్తు లుండెడివనియు బహు శాస్త్రవేత్తలు, వేద వేదాంగవిదులు సంఘమున నుత్తములుగా పరిగణింపబడెడివా రనియు తెలిసికొనుటకు కొలది నిదర్శనములు లేకపోలేదు. గురువు నేర్పినదానిని శిష్యుడు కంఠస్థము చేసెడివాడు. అదియునుంగాక ద్విజులుమాత్రమే ఆ కాలమున వేదవిద్య నభ్యసించుట కర్హమైనవారు.

## బౌద్ధయుగము :

సర్వ వర్ణములవారికి అందుబాటులో నుండని యీ విద్యాపద్ధతికి బౌద్ధయుగమున గొంత మార్పు కలిగెను. ఈవర్ణ మావర్ణ మనక యెల్ల వర్ణముల వారును బౌద్ధమతమున చేరుట కవకాశము కలిగినట్లే బౌద్ధవిద్యా పీఠములలో విద్యా సముపార్జనమునకు గూడ మంచి అవకాశము లేర్పడినవి. ఈ కాలముననే గొప్పగొప్ప విద్యాపీఠములు వెలసినవి. ఆ విద్యాపీఠములలో భరతఖండమునందలి వారే కాక దేశాంతరవాసులుకూడవచ్చి విద్య నభ్యసింపజొచ్చిరి. ఉత్తరహిందూస్థానమున తక్షశిల, నలంద మున్నగు గొప్ప విద్యాపీఠములు ఈ బౌద్ధయుగమున విరాజిల్లినవి.

దక్షిణాపథమునగూడ బౌద్ధయుగమే సమస్త కళలకు నుత్తేజన మిచ్చినకాలము. అజంతాగుహలలోని చిత్తరువులు, అమరావతి, జగ్గయ్యాపేట, నాగార్జున కొండలందలి స్థూపనిర్మాణములు, శిల్ప ప్రకృతులు దక్షిణాపథమున బౌద్ధకాలపు కళాభిరుచిని దెలుపు గొప్ప యుదాహరణములుగా నిలచియున్నవి. కాంచీపురము, శ్రీశైలము యీ కాలమున పేరొందిన విద్యాపీఠములు. ధాన్యకటకము ప్రతిష్ఠ యంతయు బౌద్ధయుగమునాటిదే. అది బౌద్ధసంఘారామములతో విలసిల్లుచు బౌద్ధులకు క్రీస్తుశకము మొదటి శతాబ్దులందు పవిత్రమైన మతపీఠముగ నుండెను. బౌద్ధమతస్థులు రెండవ బుద్ధునిగ పరిగణించు ఆర్యనాగార్జునుని కాలమున ఈ ధాన్యకటకము విద్యాపీఠమై మిగుల ప్రసిద్ధికెక్కెను. ఇది బౌద్ధవిద్యకు నిలయమై యుండెడిది. రెండు వేల బౌద్ధభిక్షువులతోను, ఆరు కళాశాలలతోను అలరారిన విశ్వవిద్యాలయముతో విలసిల్లు "లాసా" నగరము ఈ ధాన్యకటక సంఘారామము నాదర్శముగ గైకొనియే నిర్మింపబడినదని టిబెట్టు చరిత్రకారులు తెలిపిరి. ఇట్లే వేంగికూడ బౌద్ధయుగమున గొప్ప సంఘారామముతో విరాజిల్లి ఉన్నత విద్యాపీఠముగ బ్రసిద్ధి కెక్కినది. ఈ వేంగి విద్యాపీఠమునకు శ్రీ దిఙ్నాగాచార్యులవారు అధ్యక్షులుగ నుండిరి. ఈ కాలముననే దక్షిణాపథమున విలసిల్లిన మరియొక విద్యాపీఠము కాంచీపురము. ఇది వేద బౌద్ధవిద్యలు రెంటికి నిలయముగ నుండెను. పెక్కు సంఘారామములతో

శోభిల్లిన యీ నగరరాజము బౌద్ధమతము క్షీణించిన పిదపగూడ వైదికమతమునకు పట్టుగొమ్మయై కీర్తి వహించినది. కాంచీపురము రాజధానిగ పరిపాలించిన పల్లవరాజులు విద్యలను, కళలనుగూడ పోషించి శిల్పుల నెక్కువగ నాదరించియున్నారు. బౌద్ధయుగమునను, పల్లవరాజుల పరిపాలనమునను కాంచీపురమున విద్యలు చక్కగ వర్ధిల్లినట్లు మన కనేక నిదర్శనములవలన తెలియుచున్నది. వైదిక మతము పునరుద్ధరింపబడిన కాలమునగూడ కాంచీపురము గొప్ప విద్యాపీఠముగ నుండి ఘటికాస్థానమని పేర్వడసెను. బౌద్ధయుగమునందలి గొప్ప సంఘారామములలో శ్రీపర్వత మొకటి. ఇదియే నాగార్జున కొండ. ధాన్యకటక సంఘారామము పేరు ప్రతిష్ఠలు తగ్గినపిదప ఇక్ష్వాకువంశ నృపతుల యాదరాభిమానముల పొంది యిది కీర్తిగాంచినది. శ్రీపర్వత సంఘారామము పెద్ద పుస్తక భాండాగారముతో విలసిల్లిన గొప్ప విద్యాపీఠము. బౌద్ధయుగమున సంఘారామములు విద్యానిలయములుగ నుండినట్లు మనకు బోధపడును. బౌద్ధసన్యాసులీ సంఘారామములందు నివసించుచు విద్యాపిపాసువులకు విజ్ఞానప్రదానము గావించుచుండెడివారు.

## హిందూయుగము :

బౌద్ధయుగానంతర హిందూయుగమున మనకు గొప్ప మార్పు గోచరమగును. తక్షశిల, నలందాల వంటి విశ్వవిద్యాలయములు మనకు గాన్పింపవు. విద్య యంతయు బౌద్ధయుగమున బౌద్ధభిక్షువుల యధీనమునం దున్నట్లుగనే యీ యుగమున బ్రాహ్మణుల యధీనమునం దుండెను. బౌద్ధమతమునందలి సర్వమత సమాదరణీయములైన సిద్ధాంతములను, సర్వజనాదర పాత్రములైన యాకర్షణము లన్నిటిని దమమతమున పొందుపరచి దానికి జనరంజకతను, నూతనత్వమును నాపాదించి బ్రాహ్మణుడు మరల దేశమున కొక క్రొత్తతేజము కల్గించెను. హిందూసంఘమున కంతకు మతగురువే కాక విద్యాగురువునై యాచార్యత్వము వహించెను.

## గురుకులములు :

వేదవేదాంగవిదులైన బ్రాహ్మణుల వద్దకు విద్యార్థులు వెళ్ళి గురుకులవాసముచేసి విద్య నార్జించెడివారు. గురువు శిష్యుని కుమారునిగ భావించి యాదరించువాడు. శిష్యుడు తన వినయ విధేయతచేతను, భక్తిశ్రద్ధలచేతను, సపర్యలచేతను గురువును మెప్పించి అతని మన్ననలకు పాత్రుడయ్యెడివాడు. గురుజనపూజనము, శాస్త్రాధ్యయనము, పరమేశ్వర సమారాధనము తక్క అతనికి వేరు చింతలు లేవు. ఈ విధమున తల్లిదండ్రులను వదలి గురుకులవాసముచేసి విద్యపరిపూర్ణముగ నేర్వవలయునన్న, పండ్రెండేండ్లు మొదలు నలువది యెనిమిదేండ్లు పట్టుచుండెడిది. కొందరు కులపతులయొద్ద విద్యాభ్యాసము పదునారేండ్లలోనే ముగించెడివారు. విద్య పూర్తిఅయినవారికి కులపతి సదుపదేశముచేసి వారిని దీవించి స్వగృహమునకు బంపువాడు. విద్య పూర్తియగునంతవరకు వారు బ్రహ్మచర్య వ్రతమును బరిపాలించు చుండెడివారు. ఈపూర్వపు విద్యాపద్ధతి యంతయు మారిపోయినను, గురుకులవాస శ్రమకాని, కులపతి సంపూజన బాధకాని యిప్పుడు తప్పిపోయినను తుదకు వేదాధ్యయనమే ఆకాశపుష్పమగుచున్నది. బ్రాహ్మణ సంఘమున వివాహకాలమున స్నాతకము, కాశీప్రయాణము, వరుని బ్రతిమాలి తోడ్కొనివచ్చి కన్య నొసంగి పెండ్లిసేయుట అను నీయాచారములు మాత్రము పూర్వపు విద్యాపద్ధతిని జ్ఞాపకముచేయు పరిశిష్టాంశములై నిలచి యున్నవి.

## వైదికవిద్య :

బౌద్ధయుగానంతరము వర్ధిల్లిన విద్యయంతయు వైదికవిద్య అనగా కేవలము వేద శాస్త్రములకు సంబంధించినవిద్య. చతుర్దశవిద్యలు: ఋగ్యజుస్సామాథర్వణము లనియెడు నాలుగు వేదములు, శిక్ష, వ్యాకరణ, కల్ప, నిరుక్త, జ్యోతిశ్శాస్త్ర,

ఛందశ్శాస్త్రము లనబడు నాఱు వేదాంగములు, మీ మాంస, న్యాయము అను దర్శనములు, పురాణములు, ధర్మశాస్త్రములు - ఇవి విద్యార్థియై చదువవలసిన విద్యలు - పదునాలుగు విద్యలెన్ని యను విషయమున కొన్ని మతభేదములు కలవు. అయినను చతుష్షష్టికళలు వేరు. వేదవేదాంగాది విద్యలు వేఱు- అను విభాగ మాత్రమంతరింపలేదు. ఈ విధముగ వైదికవిద్య ముఖ్యముగ ఘటికాస్థానములు, అగ్రహారములు, దేవాలయములు, మఠములు అను నాలుగు విధములగు సంస్థలలో పెరిగి పెంపు గాంచినది.

## ఘటికాస్థానములు :

ఘటికాస్థానములనే విద్యాపీఠములందురు. వీటి గురించిన వివరములు తెలియవచ్చుటలేదు. ఘటికాస్థానములు ముఖ్యముగా దక్షిణాపథమునందలి శాసనములందు మాత్రమే పేర్కొనబడినవి. కాంచీపురము నేలిన నరసింహవర్మయను పల్లవరాజు బ్రాహ్మణుల ఘటికాస్థానములను నిర్మించెనను శాసనముగలదు. ఘటికాస్థానమనగా విద్యకును, ధర్మమునకును ఆలవాలమైన విద్యాపీఠమనియు, నది రాజపోషణమున వర్ధిల్లుటచేత భోగముల కాకర మనియు నూహింప వీలగును.

## అగ్రహారములు :

ఘటికాస్థానములమాట యెటులున్నను అగ్రహారము పూర్వకాలమున సుప్రసిద్ధమైన విద్యాసంస్థగ నుండెను. మానసారమను సుప్రసిద్ధ పురాతన శిల్పశాస్త్రమున విన్యాసరీతుల ననుసరించి పండ్రెండు విధములైన గ్రామభేదములు పేర్కొనబడినవి. అందు అగ్రహార మనునది యొకటి. అది విద్వాంసులైన విప్రవరులకు స్థానము. కన్నడదేశమునను, ఆంధ్రదేశమునను, అగ్రహార మగ్రహారమే కాని ద్రవిడదేశమున దానికి మంగలమనియు చతుర్వేది మంగలమనియు పేర్లు గలవు. అగ్రహారము లన్నియు వైదికవిద్య వ్యాపింపచేయుటకై తద్విద్యాభిమానులైన రాజులు, నాయకులు, జమీందారులు మొదలగువారు బ్రాహ్మణుల కొసంగినవే. అగ్రహారమువలన వచ్చు రాబడి ననుభవించుచు, విద్యార్థులై వచ్చిన బాలురకు విద్యాప్రదానము గావించుచు, జీవనోపాధి నిమిత్తము వేరు చింతలు లేక బ్రాహ్మణులు ఆధ్యాత్మికముగా కాలము గడుపువారు. కొన్ని కొన్ని యగ్రహారములందు ప్రత్యేక మిట్టిట్టి విద్యలు నేర్పు నధ్యాపకుల కిన్నిన్ని వృత్తులనికూడ నేర్పాటు లుండెడివి. అగ్రహారముల నొకవిధముగ విద్యా పీఠములని నుడువవచ్చును. అగ్రహారములు సాధారణముగ ఏకభోగములుగను, బహుభోగములుగను ఉండెడివి. ఈరీతిగ నగ్రహారములన్నియు విద్యానిలయములుగ ప్రసిద్ధివహించినట్లును, మన ప్రాచీన సంస్థలలో అగ్రహార మగ్రగణ్యముగ నున్నట్లును తెలియును.

## దేవాలయములు :

అగ్రహారములకు పిదప పరిగణింపదగిన ప్రాచీన విద్యాసంస్థ దేవాలయము. పూర్వకాలమున దేవాలయముతో సరిపోల్చదగిన మహాసంస్థ యించుమించుగ లేదు. అది మతధర్మముల నుద్బోధించు గురుపీఠము. వేదచోదిత విద్యాప్రదానము గావించు విద్యానిలయము. మతబోధకు లుపన్యసించు నుపన్యాస వేదిక. శాస్త్రజ్ఞులు వాక్యార్థము గావించు సభాభవనము. పౌరాణికు లితిహాసములు వినిపించు సత్రశాల. భాగవతోత్తములు పరమేశ్వరారాధనము గావించు పూజామండపము. అట్టిది పూర్వకాలపు దేవాలయము. దేవాలయము గొప్ప విద్యాసంస్థయై వైదికవిద్యకు గొప్పయాలంబముగ నుండినట్లు, దక్షిణాపథమునందలి ప్రాచీన శాసనముల ననుసరించి తెలియుచున్నది. ఆకాలము వేరు. ఈకాలము వేరు. కాని యిదికూడ ఆ గతకాలపు పరిణామమే యగుట నేటి నూతన విద్యావిధానమునందును ఉన్నతి నాశింతము.



# పరిస్థితులు

*V. Siva Prasad,*
**P. U. C.**

అది రాత్రి. చలిగాలి హోరున వీస్తున్నది. ఎముకలు కొరుకుతున్న ట్లనిపిస్తున్నది. బ్రిడ్జిమీద లారీలు, కార్లు అప్పుడప్పుడు మాత్రమే తిరుగుతున్నవి. రోడ్డుమీద ఇద్దరు వ్యక్తులు నడుస్తున్నారు. ఇద్దరూ నిశ్శబ్దంగానే ఉన్నారు. కడుపులో కాలిపోతున్నది. నిదుర తూగిపోతున్నది. వారుకూడ జోగుతున్నారు.

ఎంతసేపని ఇలా? ఇక ఉండబట్టలేక "ఏరా భీమన్నా! ఇంతవరకు ఎవడూ కనపడ్డేం? తెల్లారి లేచి ఎవడిమొహం చూశామోగాని యింతవరకు బోణీ కాలేద"న్నా డొకవ్యక్తి. "ఏంజేస్తాం రామన్నా! మన ఖర్మ. ఆకలిరాముడు ఆవురుమంటున్నాడు. అలా బ్రిడ్జీకేసి పోదాం పద, ఎవడేనా దొరకచ్చు" అన్నాడు రెండవవాడు.

ఇద్దరూ మంచి బలశాలులు. కండలు పెరిగి, కొమ్ములు తిరిగినవారు. అవసరమనిపిస్తే ఎంత పనికైనా వెనుదీయరు. పెద్ద పెద్ద బుర్రమీసాలు, గళ్ళలుంగీలు, తలకి చుట్టుకున్న గుడ్డలు, పగలు చూస్తే రాత్రి కలలోకి వచ్చేటట్లున్నారు. ఇక ఎవరేనా చిన్నపిల్లలు ఆ సమయంలో వీళ్ళను చూస్తే జడుసుకుని కెవ్వున కేక పెట్టాలిసిందే.

కాళ్ళీడ్చుకుంటూ బ్రిడ్జికేసి బయల్దేరారు. బ్రిడ్జికి అటువేపునుంచి ఎవరో వ్యక్తి వస్తున్నాడు. అతన్ని చూడగానే వీళ్ళకి కొంచెం ధైర్యం చిక్కింది. దగ్గరకు రానిచ్చి పట్టుకున్నారు. భీమన్న కత్తి తీశాడు. "ఏయ్! మర్యాదగా జేబులలో ఉన్న వస్తువులన్నీ మాకివ్వు. లేకుంటే చంపేసి, లాక్కుని, నీళ్ళలో పారేసి పోతాం" అన్నాడు రామన్న. ఆ వ్యక్తిచొక్కా గట్టిగా పట్టుకుంటూ. ఎలాంటివారికైనా ఆ సమయంలో వణుకు పుట్టాలిసిందే. అందులో ఆ వచ్చినవ్యక్తి చీపురుపుల్లతాతలా వున్నాడు. ఆ మాటలు వినేసరికి, కత్తి చూసేసరికి ముచ్చెమటలు పోసి, కళ్ళు

తిరిగి, కొమ్ములుగల మనుషులు కనిపిస్తున్నట్లనిపించింది. స్పృహ ఉన్నదో లేదో తెలియదుకాని వారిపనికి ఎదురు చెప్పలేదు. వారు జేబులో వెతుకగా ఒక పర్సు, కొన్ని కాగితాలు కనిపించాయి. పర్సులో డబ్బు లెక్కపెడుతుండగా క్రిందపడిన వాడు లేచి మెల్లగా జారుకున్నాడు. పర్సులో ఆరు పదులనోట్లు, అయిదు విడికాగితాలు, చిల్లర ఉన్నవి.

పరవాలేదనుకున్నారు. గబగబా దగ్గరలో ఉన్న హోటల్‌కి దారితీశారు. ఉన్నవి తెప్పించుకుని తిన్నన్ని తిన్నారు. (వేలి కండేంతవరకు తిన్నారు) బిల్లు చెల్లించి బయటపడ్డారు.

ఆత్మారాముడు, ఆకలిరాముడు శాంతించగానే నిద్రాదేవత విజృంభించింది. "ఓరే భీమన్నా! నిద్ర ముంచుకొస్తుందిరా. కాస్త కునుకుతీద్దాం, ఆ అరుగుమీదకి పోదామా?" అన్నాడు రామన్న. సరే పదమని వెళ్ళి అరుగుమీద పడుకున్నారు.

కునుకు పట్టబోతోంది. దగ్గర్లో పోలీస్ విజిల్ వాళ్ళకి మేలుకొలుపు పాడింది. త్రుళ్ళిపడి లేచి అటూ ఇటూ చూశారు. ఒక పోలీస్ ఆదిక్కుగా పరుగెత్తుకురావడం చూశారు. ప్రక్కనే ఉన్న ఒక సందులోకి పరుగెత్తారు. పోలీసు వీళ్ళనుచూసి అనుమానపడి వెంట పరుగెత్తాడు. వాళ్ళు ఇంకా లోనికి పరుగెత్తారు, రోడ్లు చేరుకుని దారిపడదామని. అప్పుడు తెలిసింది ఆ సందుకు మరొకదారి లేదని. బోనులోపడ్డ ఎలకల్లాగయ్యారు. తప్పించుకోడానికి మరో దారిలేదు. చెత్తకుండ ప్రక్కన నక్కారు. పోలీసు బ్యాటరీ వెలిగించి వెదకసాగాడు. తైలసంస్కారంలేని వారి జుట్టు ఆ కుండీలో నిండుగా ఉన్న చెత్తలో కలిసిపోయింది. ఈ ఊసరవెల్లులను కనిపెట్టడానికి పోలీసు యింకొంచెం ముందుకెళ్ళాడు. అదను కనిపెట్టి భీమన్న మీదకు దూకి చేతిమీద కొట్టాడు. చెయ్యి విరిగినంతపనయి బాటరీ క్రిందపడి అద్దం పగిలింది. రామన్న పోలీసును తన బాహుపంజరంలో బంధించి మెలిపెట్టి క్రింద పడదోశాడు. భీమన్న కత్తి తీశాడు. క్రిందపడిన బ్యాటరీ వెలుగులో పోలీసు కళ్ళుచెదరేలా కత్తి మెరసింది. కత్తికి రక్తదాహం తీరింది. డ్రెయినేజి మూత తెరచి అందులోకి ఈడ్చేశారు. బ్యాటరీనికూడా విసరేసి మూత మూశారు. చెమటలుపట్టిన ముఖాల్ని తుడుచుకుంటూ సందు దాటారు. మళ్ళీ నిద్ర చెడగొట్టే దోమలు లేని ప్రదేశంలో నిద్ర కుపక్రమించారు. తీవ్రమైన శ్వాసక్రియ మందగించగానే నిద్రాదేవి వారికి మత్తుమందు పెట్టింది.

మర్నాడంతా సురాశాలవద్ద సురలోకసౌఖ్యం లభించింది. నేటి ఖుషీలో వారు రేపటిగురించి ఆలోచించనేలేదు. వచ్చిన లక్ష్మి వచ్చినట్లే జారుకుంది. జూదరులవద్దకు, పానశాల యజమానుల వద్దకు, వారివద్దా నిలువదని వారికీ తెలియదు. "నేడే నీదోయ్ సుఖించవోయ్" అన్న సూక్తి వీరికి ఆదర్శము. జేబులు ఖాళీ అయినదాకా వారు ఈ లోకంలో లేరు. ఆపైన మామూలే.

పగలు ఊరువెంట తిరిగితే వీరికి పని జరుగదు. పగలంతా దాక్కొని రాత్రుళ్ళు వేటాడే అడవిలోని క్రూరజంతువుల బంధువులు, రాబందులు. వీరికి రేచుక్కలవంటి పోలీసులంటే పడదు. వీలయితే తప్పించుకోవడము, వీలు లేకపోతే బలమెరిగి చంపడము. మరొకటి వీరి బుర్ర కింతవరకు తట్టలేదు. నిషావదిలినదాకా, చీకటి పడినదాకా ఆ పానశాల వెనుక గడిపారు. ఆపైన ఆత్మారాముడిగోల, మళ్ళీ వేట ప్రారంభం. ఆ ఊరి చివరిభాగంలో వీళ్ళ వల కేది చిక్కలేదు. అక్కడ పడుకోడానికి అరుగులు లేవు. ఈ తడవ చెట్లు ఎక్కి పడుకున్నారు. ఆ దోవనపోతున్న పోలీసు జీపు హెడ్‌లైట్ల కాంతి వీరికి మేలుకొలుపు పాడింది. చెట్లమీదనుంచిదూకి చీకట్లోకి పరుగెత్తారు. పోలీసులు అనుమానించి వెంబడించారు. ఆ దారి జీపు నడకకు అనువుగాలేదు. పోలీసులు జీపుదిగి వెంబడించారు. వారు తప్పించుకోవడానికి

శక్తికొద్దీ పరుగులు వేస్తున్నారు. పోలీసులు మరింత సమీపిస్తున్నారు. బూట్ల, విజిళ్ళచప్పుడు దగ్గరై ఎక్కువయింది. బ్యాటరీల కాంతులు వీరిపై తిరుగుతున్నవి. గభాలున ఓ మలుపుతిరిగి చెరొకపొదలో దూరారు. ఆ ప్రక్కనేఉన్న పొలంలోని ఇద్దరు వ్యక్తులు పోలీసులనుచూచి నిలబడ్డారు. పొదలోని ముళ్ళు, కడుపులో ఆకలి, గుండెల్లోభయం, కంటిమీద చాలని నిద్ర వీరిని బాధిస్తున్నవి. పోలీసులు వారినిచూచి వీరే అనుకుని అటు పరుగెత్తారు.

గుండెలు కుదటపడ్డవి. వారు నిజం తెలుసుకునేలోపుగా తప్పించుకోవాలి. చప్పుడు లేకుండా, పొదలమాటున నక్కుతూ ఓ గుడిసె చేరుకున్నారు. తలుపుతీసి లోపలికి ప్రవేశించారు. రామన్న తలుపు గడియపెట్టాడు. తలుపుసందులో నుంచి బయటకు చూశారు. పోలీసులు వెళ్ళిపోయారు.

కళ్ళు అప్పుడే సర్దుకుంటున్నవి. శ్వాస స్వేచ్ఛగా పీల్చుకుంటూ గుడిసె నొకసారి తేరిపారచూశారు. ఒక ఆజానుబాహుడైన యువకుడు అప్పుడే భోజనానికి ఉపక్రమించబోయి వీరిని చూచి లేచి నిల్చున్నాడు. గంభీరమైనకళ్ళు వారి చూపులను ఆకట్టుకున్నవి. ఉంగరాలు తిరిగిన ముంగురులు ముఖంమీద నృత్యం చేస్తున్నవి. పచ్చటి శరీరం అతని లేత యౌవనాన్ని తెలుపుతున్నట్లున్నది. కొనదేరినముక్కు హుందాకి పీఠంలా ఉన్నది. ఆతనిని చూచిన వీరు ఒకరినొకరు చూచుకున్నారు. అతను వీరి పరిస్థితిని గ్రహించాడు. చిరునవ్వు నవ్వుతూ "భయమేమి లేదు. ప్రమాదం తప్పింది. ముఖాలు పీక్కుపోయినవి, భోంచేశారా ?" అని అడిగాడు. భోజన మనగానే ప్రాణం లేచివచ్చినట్లయింది. లేదన్నట్లు తలలు ఊపారు. కుండలోని అన్నమంతా రెండు కంచాలలో వాళ్ళిద్దరికి పెట్టాడు. వాళ్ళు అతనివైపు చూశారు. "మీరు భోంచెయ్యండి"అని తాను పాత్రలోనిపాలు గ్లాసులో వంచుకొని త్రాగాడు. వాళ్ళని ఆకలి మరేమీ మాట్లాడనివ్వలేదు. ఆ అంతుశపుపోట్లు భరించలేక ఆవు రావురుమంటూ చివరి మెతుకులవరకు తిని నీళ్ళు త్రాగారు. పొట్టలు సర్దుకుంటూ త్రేవ్ మని త్రేన్చారు.

అతను వారికొక పెద్దచాపవేసి తను బొంత పరచుకున్నాడు. "ఇక పడుకోండి. మిగిలినవి తెల్లారి చూసుకోవచ్చు" అని బొంత కప్పుకొని వత్తిగిల్లాడు. వారు అలసిన శరీరాలను శయనింపజేశారు. కొద్దిసేపటిలోనే వారికి నిద్ర గాఢంగా పట్టింది.

* * *

రాత్రంతా వారికి మెలకువలేదు. తెల్లవారుఝామున రామన్నకు మెలకువ వచ్చింది. భీమన్నను లేపాడు. ఆవలిస్తూ చిటికలేస్తూ లేవబోయాడు. రామన్న చప్పుడు చెయ్యవద్దన్నట్టు సైగచేశాడు. ఇద్దరూ అతనివైపు చూశారు. ప్రశాంతంగా నిదురపోతున్నాడు. ముఖంపై ముంగురులు దోబూచులాడుతున్నవి. భీమన్నకు కత్తివద్దకు చెయ్యి ఆడలేదు. మెల్లిగా ఇద్దరూలేచి పెట్టె వెతికారు. బట్టల అడుగున చిన్నపెట్టెలో వారికి కావలసినంత లక్ష్మి దొరికింది. సంతృప్తిపడి తలుపుతీసి జారుకున్నారు. అతను రాత్రి ఆశ్రయమిచ్చి ఆకలి తీర్చాడన్నది వారికి గుర్తు లేదు.

ఫలహారంకోసం ఒక హోటల్లో అడుగు పెట్టారు. అక్కడ ఇద్దరు పోలీసులున్నారు. వీరు అక్కడనుంచి చల్లగా జారుకుని మరొక హోటల్ కి దారితీశారు. వీరికి అక్కడకూడా ఎర్రటోపీ ఎదురయింది. ఒక కాలువ వంతెనక్రింద తాత్కాలికంగా మకాం పెట్టారు. ఆ వంతెనక్రింద పడుకోడానికి వీలుగా అరుగులాటిస్థలం ఉంది. రామన్న వెళ్ళి ఏదో చిన్న హోటల్ లో ఇడ్లీలు పొట్లాలు కట్టించుకొచ్చాడు. అన్నీ తినబోయారు. మధ్యాహ్నానికి కావాలనే సంగతి తట్టింది. భవిష్యత్తును గురించి ఆలోచించడం వాళ్ళకు ఇదే మొదటి

పారి, సగం తిని సగం దాచుకున్నారు. పోలీసులు వీళ్ళకోసం గాలిస్తున్నట్లపించింది. సుర దొరకే సూచనలు లేకపోవడంవల్ల అంత మత్తుని కలిగించే నిద్ర వారికి వచ్చింది. కాళ్ళు పారచాపుకుని పడ కేశారు. సోమరితనానికి నిద్ర మిత్రుడు.

చీకటి పడినతరువాత ఆకలిరాముని మేలుకొలు పుతో నిద్ర లేచారు. వేటకు బయల్దేరారు. కొంచెపు సంపాదన వారికి వెగటయింది. పెద్ద మొత్తం సమకూర్చుకొని ఆ ప్రదేశం వదలి పారి పోదా మనుకున్నారు. ఎత్తుకు ఊతనిస్తున్నట్లు వీధిలోని ఒక మేడ వారిని ఆకర్షించింది. ఆహ్వానా న్నందుకొని, పిట్టగోడ నధిరోహించి నీళ్ళగొట్టం సహాయంతో పైకి చేరుకున్నారు. వంటగది వాస నలు పసిగట్టి బొగ్గులబస్తాల వెనుక మాటువేశారు. సద్దుమణిగింది. అందరు నిద్రపోతున్నారు. వీళ్ళు మెల్లగా వంటగది ప్రవేశించి మిగిలిన వంటకాలను పాలు పెరుగులను స్వాహాచేశారు. పిదప ఒక గది తలుపువద్దకు చేరారు. అది శేఠ్‌గారి గది కాదని వారికి తెలియదు. తలుపులు కొట్టారు. భీమన్న కత్తిని చేతికి పరంచేశాడు. తలుపులు తెరచుకున్నవి. భీమన్న గభాల్న లోనికిదూకి "కాలు కదిపారంటే కాలునివద్దకు పంపిస్తా" నన్నాడు. ఆ లోపల ఉన్న నవదంపతులు ఆ హఠాత్సంఘటనకు అదరి పోయారు. "ఇనప్పెట్టి ఎక్కడ?" అని గద్దిం చాడు రామన్న. వాళ్ళు నిలువెల్ల వణికిపోయి ఒకరి కొకరు అతుక్కుపోయారు. 'ఏం పలకరేం?' అని కత్తి ఝుళిపించాడు భీమన్న. వాళ్ళకి ముచ్చె మటలు పోశాయి. భయంభయంగా ప్రక్క గది వైపు వేలు చూపారు, దుప్పటి చీల్చి వాళ్ళను కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ప్రక్కగదికి దారి తీశారు. తలుపు కొట్టారు, జవాబులేదు. తలుపులు విరక్కొట్టి లోపలికి ప్రవేశించారు. పడుకున్న శేఠ్ కంగారుగా లేచి గోడవైపు పరు పరుగెత్తబోయాడు. రామన్న అతన్ని బంధిం చాడు. భీమన్న తాళాలు వెదకి ఇనప్పెట్టి తెరి చాడు. రామన్న శేఠ్‌ను క్రిందపడేశాడు. ఇన ప్పెట్టెముందు దుప్పటిపరచారు. పెట్టిలోని నగా నట్రా దుప్పటిలో మూటగడుతున్నారు. శేఠ్ మెల్లగా లేచి గోడనున్న తుపాకిని అందుకోబో యాడు. భీమన్న ఇది కనిపెట్టి మీదకు దూకాడు. రామన్న తుపాకి లాక్కుని పారేశాడు. భీమన్న తన కత్తికి పనిచెప్పాడు.

డబ్బుమూటతో గొట్టం దిగుతున్నారు. ఆ వీధిని పోతున్న పోలీస్ వీళ్ళను చూశాడు. వారు మూట పారేసి పారిపోతున్నారు. విజిల్ వేస్తూ వెంటబడ్డాడు పోలీసు. దొడ్డిదోవన పారిపోతున్నా రిద్దరూ. విజిల్ విని మరికొందరు పోలీసులు వెంట బడ్డారు. వీరు ఊరి చివరివైపుగా పారిపోతు న్నారు. ఎన్నో సందులు వీధులు తిరిగారు. పోలీ సులు కొంచెం దూరమయ్యారు. ఈలోపుగా దాక్కుంటే తప్పించుకోవచ్చును. వెంటనే కన బడిన ఒక గుడిసెలో ప్రవేశించి తలుపు గడియ పెట్టారు.

తలుపు సందులోనుంచి చూశారు. పోలీసులు మరొక దిక్కుగా వెళ్ళిపోయారు. గుండెలు కుదుటపడ్డయ్. వెనక్కు తిరిగారు అతడే! గంభీ రంగా ఉన్నాడు. అతని ముఖంలో కోపంలేదు. "నన్నడిగితే నేను ఇచ్చేవాణ్ణి. తొందరపడ్డారు. మీ మీద నాకు కోపం లేదు. మీవంటివాళ్ళను బాగుచెయ్యగలిగితేచాలు. నాకేం జరిగినా బాధ పడను" అన్నాడు. వారికి ఏంచెయ్యడానికి తోచ లేదు. అతని లాల్చిలోనుంచి కొంతడబ్బు తొంగి చూస్తున్నది. భీమన్నకు కత్తిమీదగా చేతులు జార లేదు. అతని చూపులు అది కనిపెట్టాయి. "ఇంకా మీకు డబ్బుమీదఆశ తీరలేదన్నమాట సరే ఇదీ తీసుకొండి" అంటూ ఆ డబ్బును వారిపై విస రేశాడు. వాళ్ళకు చేతులు వణికాయి. కళ్లు బైర్లు కమ్మాయి. తలలు వాల్చేశారు. పాదాలమీద పడి పోయినంతపని చేశారు.



Old Boys at Agricultural College, Bapatla - Final Year.



Old Boys at Birla Institute of Technology and Science, Pilani.



Old Boys at Medical College, Guntur - First Year



Old Boys at the Engineering College, Kakinada
(I Year, 3-Year B. E. Course)

వాళ్ళపరిస్థితి అతనికి అర్థమయింది. వారికొక మంచిమార్గం చూపించాలి. వారిని మంచివారిగా చేయాలి. వారి కనుకొలుకులలో నీళ్ళు నిలచినవి. అతను వారికి అభయమిస్తున్నట్లు వీపులు తట్టాడు. వారికీ దుఃఖం ఆగలేదు. తమ కథని అతనికి చెప్పు కున్నారు. "పశ్చాత్తాపమే మిమ్మల్ని రక్షిస్తుంది. ఇకనుంచి దొంగతనాలు, హత్యలు తలపెట్టకూడదు. ఇతరులకు బాధకలుగని విధంగా మంచిగా నడచు కోవాలి. అలాగని ప్రమాణాలుచేస్తే మిమ్మల్ని నాతోనే ఉంచుకుంటాను. నేను సంపాదించిన సొమ్ముతో మన ముగ్గురం బ్రతకవచ్చు. ఏ నాడయినా చేసిన ప్రమాణాలు మీరితే నా దగ్గర మీకికస్థానం ఉండదు" అన్నాడతను. సమ్మతమే నన్నట్లు తల లూపారు. దేవుని ఎదుట ప్రమాణాలు చేశారు.

"ఆ కత్తితీసి అక్కడ పెట్టండి. ఇక అది క్రూర కర్మలకు తప్ప ముట్టుకోరాదు. ఆ గడ్డాలు మీసాలు తీసేయ్యాలి. స్నానాలు చెయ్యండి. నాదుస్తు లిస్తాను" అన్నాడతను.

తెల్లవారుఝామునసే వాళ్లులేచి తమమీసాలు, గడ్డాలు తీసివేశారు. హాయిగా స్నానం చేశారు. అతనిచ్చిన పంచెలు లాల్చీలు కట్టు కున్నారు. "ఇప్పుడు బావున్నారు. రోజు ఇలాగే ఉండాలి. ఇక నేను మిల్లుకు వెళతాను, ఇల్లు జాగ్రత్త!" అని చెప్పి వెళ్ళిపోయాడు.

అద్దాలలో తమ క్రొత్తవేషాలను చూచు కున్నారు. ఈ వేషంలో ఏదో గంభీర్యం, గొప్ప తనం కనిపించాయి. రాత్రి విసిరేసిన డబ్బు ఇంకా అక్కడే పడిఉంది. రామన్న ఆ డబ్బును తీశాడు. ఇద్దరు ముఖాలు చూచుకున్నారు. ఆ డబ్బును పెట్టెలో బట్టల అడుగున పెట్టారు.

సోమరిగా కూర్చోవడం వారికి నచ్చలేదు. ఇంట్లోఉన్న వస్తువులతో వంట ప్రారంభించారు. అతడు మిల్లునుండి తిరిగి వచ్చేసరికి వంటలు పూర్తి యినవి. వీరి ప్రవర్తన మారుతుందని అతను సంతో షించాడు. భోజనాలు ముగించారు.

"మీకు కావలసిన సామాన్లు తెచ్చాను. సాయంత్రం గుడికివెళదాం. తయారై ఉండండి" అన్నాడతను. తల లూపారు.

సాయంత్రానికి క్రొత్తవేషాలతో గుడికివెళ్లారు. వారికి అంతవరకు క్యూలో నిలబడవలసిన అవసరం కలగలేదు. కలిగితే తోసుకొని వెళ్ళిపోయేవారు. నేడు అలా చెయ్యబుద్ధి కాలేదు. అతనితోబాటు క్యూలో నిలబడి దైవదర్శనం చేసుకున్నారు. దారి లోని బిచ్చగాళ్ళకు కొబ్బరిముక్కలు వేశారు. వారి కారోజు ఎంతో ఆనందంగా వున్నది.

ఎదురుగా ఒక పోలీసు వస్తున్నాడు. వీళ్ళు పారిపోజూచారు. అతను వీరిని పోనివ్వలేదు. బెరుకుగానే ముందుకు నడిచారు. పోలీసు వీరిని పట్టించుకోలేదు. ఒకవేళ ఇదివరకు చూసివున్నా ఇప్పుడు గుర్తుపట్టలేదు. తనదారిని తాను వెళ్ళి పోయాడు.

"మీరు ఇదివరకటివారు కారు. యిప్పుడు మారిపోయారు. మీకిది పునర్జన్మ. ఇంక మీరు భయపడనక్కరలేదు... పూర్వజన్మస్మృతులు అనవ సరం" అన్నాడతను.

చలికాలం పోయింది. పాత ఆకులు రాలిపో యాయి. క్రొత్తఆకులు చిగురుస్తున్నవి. వారిలో పూర్తిగా మార్పు వచ్చింది. పూర్వపు లక్షణాలు కంచుకాగడాకి కూడా కనిపించడంలేదు. వీరి పూర్వచరిత్ర ఎవరికైనా చెప్పితే ఎవరూ నమ్మరు.

వీరిప్పుడు అతను చేస్తున్న మిల్లులోనే పనిచేస్తు న్నారు. క్రమం తప్పక గుడికివెళ్ళి భగవంతుని దర్శనం చేసుకుంటున్నారు. సోమరితనాన్ని మరచి నలుగురితో పనిచెయ్యడంలో గల ఆనందాన్ని వారు గ్రహించారు. ఆ రోజులు వాళ్ళకి సుఖవం తంగా కనిపించినవి.

అతను వీరిని చూచినప్పుడల్లా ఎంతో సంతోష పడుతున్నాడు. ఏ మనిషి జన్మతహా చెడ్డవాడు కాడు. పరిస్థితుల ప్రాబల్యమే వారిని మార్చి వేస్తుంది. ఆ చెడు అనే తెర తొలగిస్తే వారిలో మంచి అనే జ్యోతి వెలుగుతుంది. అతనిని వీరు భక్తితో పూజిస్తారు. అతనియెదుట వీరికి నాలుకలు లేవు. అతనిమాటకు ఎదురుతిరిగే అణువులే వీరిలో లేవు. వీరివలె తిరిగి వారందరు ఇలా బాగు చెయ్యబడితే యిక ప్రపంచంలో దౌర్జన్యాలు, దోపిడీలు ఉండవని అతననుకొన్నాడు. యిలా కొంతకాలం సుఖంగానే గడిచింది.

ఆ గుడిసెలున్న స్థలాలు నిజానికి వారుకొన్నవి కావు. ఊరుచివరి ప్రదేశాలు. బీదా బిక్కి తల దాచుకోవడానికి వేసుకున్న గుడిసెలు. కొన్ని తరాలుగా వారాచోటు కదలి ఎరుగరు. కదలవలసిన అవసరం రాలేదు.

నేడు వచ్చింది. ఆ స్థలాలను ఒక సేఠ్ కొన్నాడు. అందర్నీ ఖాళీ చెయ్యమని చెప్పాడు. వారిప్పుడు కష్టజీవులు. అక్కడినుండి వారిని తరిమితే వారికి మరి నీడలేదు. వారు శేఠ్‌ని ఆమాటే అడిగారు. అతనికిదంతా అరణ్యరోదన. తను కొన్న స్థలం మొత్తంలో వీరిస్థలం కొద్ది భాగం మాత్రమేనని తలచలేదు. వారిపై జాలితలచలేదు. రేపటిలోగా ఖాళీ చెయ్యకపోతే పోలీసులను పిలిపించి బలవంతాన ఖాళీ చేయిస్తానని బెదిరించి వెళ్ళిపోయాడు. ఆ చోటు విడిచిపోతే వీరికి చెట్టు పుట్టలే గతి. ఆ నీడనుండికూడ మరొకరు తరుమరని ఖాయమేమీలేదు. వారంతా కలిసి, చదువుకున్నవాడు, సంగతి తెలిసినవాడని "అతన్ని" అడిగారు. "మీరు నిశ్చింతగా ఉండండి. ఎలా ఖాళీ చేయిస్తాడో నేనూ చూస్తా" నన్నాడు.

శేఠ్ అన్నంతపని చేశాడు. పోలీసులతోసహా తెల్లవారే వచ్చి దిగాడు. వారు వీరి గుడిసెలన్నీ పీకేశారు. సామాన్లు విసిరేశారు. మట్టిగోడలు పడగొట్టేశారు. అందరిని యివతలకు నెట్టి స్థలం చూట్టూ కంచె కట్టేశారు. కంచె సమీపంలో చేరినవారిని లాఠీదెబ్బలు కొట్టారు. ఆ బాధను తట్టుకోలేని ఒక ముసలి చనిపోయాడు. నీడపోయిన పేదజీవుల ఆక్రందన మేడలపై మేడలు కట్టించవూనిన శేఠ్‌కు అర్థంకాలేదు. వినిపించుకోలేదు.

అతను ఆలోచిస్తున్నాడు దీనికి ప్రతీకారం ఏమిటని. అంతుబట్టలేదు. బుర్ర వేడెక్కింది. మెతుకు ముట్టలేదు. కళ్ళు చింతనిప్పులయ్యాయి. అంతా సద్దుమణిగింది. ఏడ్చినజీవులు అలసి నిద్రించారు. వెన్నెల పిండారబోసినట్లుంది. రామన్న భీమన్నలకు నిద్ర ఆవహించింది. అతనికి నిద్దరాలేదు. ప్రతీకారజ్వాల అతనిగుండె మండిస్తోంది. లేచి నుంచున్నాడు. విసిరేసిన పెట్టెలోనుంచి బాకు తొంగిచూస్తున్నది. అది వెన్నెలలో తళుక్కున మెరిసింది. కత్తి తీసుకుని బయల్దేరాడు.

కాళ్లుతగిలి రామన్న, భీమన్నలు, నిద్రలేచారు. అతని ఉగ్రరూపాన్ని వెన్నెల్లో చూశారు. గంభీరంగా ఉండే అతని ముఖంలో రౌద్రం తాండవిస్తోంది. ఔదార్యం మెరిసేకళ్లు చింతనిప్పు లయాయి. చంద్రుని మబ్బులు కప్పుతున్నవి. అతని ఉద్దేశం అర్థమయింది. ఏదో చెప్పాలనుకున్నారు, నోరు పెగల్లేదు. మౌనంగా అతన్ని అనుసరించారు.

అతను చకచకా అడుగులేస్తున్నాడు. చలి విపరీతంగా ఉంది. అయినా అంత చలిలోనూ అతనికి వళ్ళంతా చెమట ముద్దయింది. తాను చేయబోయే పనిని గురించిన విచక్షణాజ్ఞానం అతనిలో ఆక్షణం నశించింది. వారు యిద్దరు గాభరాగా అతనివెనకే వస్తున్నారు. వర్షంవచ్చే సూచనలు కనిపిస్తున్నవి.

ఆ శేఠ్ మేడ చేరుకున్నారు. అతడు వారినక్కడే ఆపి లోనికి ప్రవేశించాడు. వారికి గుం

డెలు వేగంగా కొట్టుకుంటున్నవి. అతను నీళ్ళ గొట్టంమీద ప్రాకుతూ ఉండటం వీరు మెరుపు వెలుగులో చూచారు. క్షణమొక యుగంగా గడుస్తోంది. చలి విపరీతమయింది. గాలి హోరున వీస్తోంది. ఉరుములు, మెరుపులు బెదరిస్తున్నవి. జడివాన ప్రారంభమయింది. వాతావరణం తుఫానులాగా తయారయింది. ఆకాశం చిల్లులుపడినట్లు వర్షం కురుస్తోంది.

పెద్దమెరుపు మెరిసింది. అతను తిరిగివచ్చాడు. బట్టలు రక్తసిక్తంగా ఉన్నవి. పెదవులు వణుకుతున్నవి. కత్తిమీది రక్తధారలు వర్షపుచుక్కలకు కరగి కారుతున్నవి. మరొక చేతిలో మూట ఉన్నది. మెరపు మెరసింది. అతని బట్టలు అప్పటికే తడిసివున్నయ్. వారికి నిలువుగుడ్లు పడ్డయ్.

కొంతసేపటికి అతనే, "ఇంతవరకు సుఖంగా జరిగింది. ఇక మీ జీవనం మీరే చూసుకోవాలి. ఈ మూటలో కావలసినంత ధనం ఉంది. వీటితో మీరు ఎక్కడికైనా పారిపోయి సుఖంగా జీవించండి".

మూట వారిచేతుల్లో పెట్టాడు. కత్తి చేతిలో అలాగే ఉంది. వీధిమలుపు తిరిగాడు. వీధిమలుపు వరకు వెంబడించారు. ఆపైన అడుగు పడలేదు. అతను పోలీస్ స్టేషన్ వైపుగా నడక సాగించాడు. వారి శరీరాలలో చైతన్యం లేదు. కనుకొలుకులలో నీరు నిలచింది. అది వర్షపునీరుతో కలవలేదు. పెద్దగా ఉరిమింది. దూరంగా ఎక్కడో పిడుగు పడింది.



# ఎండిన బ్రతుకు

టి. భాస్కరరావు,
I B. Sc. (C. B. Z.)

చైత్రమాసం. ఆకాశం రంగులు మార్చుకుంటోంది. ఎవరో ఎంగిలివిస్తరి వీధిలోకి విసిరారు. అంతవరకు ఆకలితో అంగలారుస్తున్న కుక్క తోకాడించుకుంటూ వచ్చి విస్తర్లోని రెండు మెతుకులూ గతికి వెళ్ళిపోయింది. ఆ కుక్కను చంపివేయాలన్నంత కోపం వచ్చింది నారాయణరావుకి. "పాడుకుక్క వీధిలో పడేసిన ఎంగిలాకులు ఇదే గతికేస్తుంది; దీని ఆకలి పాడుగాను!" అని చిన్నగా దీవించాడు ఈర్ష్యతో, కంటికి దూరమవుతున్న కుక్కను చూస్తూ; మరోసారి తల పంకించి చుట్టూ చూచాడు. చెత్తతొట్టిలో అరటి ఆకులు నముల్తూ తనకేసి చూస్తున్న గేదె కనిపించింది. "నాకంటే నీవే వెయ్యిరెట్లు మేలు - !" అని గాఢంగా నిట్టూర్చి, మండుతుండే పొట్టను తడువుకున్నాడు; మాసిన తల; పెరిగిన గడ్డం; లోతుకళ్ళు; చింకిపేలికలు; కలిగిన నారాయణరావు, ఈ జానెడు పొట్టకోసం అతడు అభిమానాన్ని చంపుకొని భిక్షాటన చేయవలసివచ్చింది. దేవుని ధర్మమా - ! అని మునిసిపాలిటీ కొళాయి పంపునీళ్ళు చాలా సహాయపడ్డాయి అతడు బ్రతికేందుకు. పోతే సిటీమార్కెట్ లో కుళ్ళుకాయలు; దుంపలు; పండ్లు; కడుపుమంటను కొంతకాలం చల్లార్చాయి. ఐశ్వర్యవంతమని చరిత్రప్రసిద్ధివహించిన ఈ దేశంలో నారాయణరావులాంటి అష్టదరిద్రులు శతకోటిమంది పుట్టుకరావడంవలన దొరికే కుళ్ళుకాయలకు కూడా గిరాకి వచ్చిపడింది. కానీ ఇంతపెద్ద సిటీలో పంపులు నీటిసప్లయి చేయడానికి కూడా టైమంటూ నిర్ణయించడంవలన అనుకున్న సమయాల్లో గొంతు తడుపుకోడం ఒక క్లిష్ట సమస్యగా తయారయింది నారాయణరావుకు. ఇంటింటికి తిరిగి "భిక్షాం దేహి" అని ఘోష పెట్టినా అతని మట్టిమూకుడు అన్నంతో నిండేది కాదు. పైగా గృహిణులు కర్ణకఠోరంగా పెట్టే శాపాలు మాత్రం అతని చెవికి తగిలి బాధ కలిగించేవి.

"ధరలు ఆకాశానికి అంటుతుంటే ఎంత దానపరులైనా ఎలా దానం చేస్తారు-? తనలాంటి నిరుపేదల ఆకలి తీర్చేందుకు కనీసం కాశిలో ఒక అన్నపూర్ణ ఉద్భవింపకూడదూ - ! పోనీ ఉద్యోగం చేద్దామంటే తన క్వాలిఫికేషను బి. ఏ. నిరు

ద్యోగుల జాబితాను దాటిపోలేకపోయింది. కనీసం తానొక మినిష్టరుకు బంధువుగా పుట్టివుంటే ఉద్యోగంకోసం పెనుగులాట ఆ పాటి అవసరం కలుగకుండా పోయివుండవచ్చు" అని అనుకోకపోలేదు నారాయణరావు. అతని దురదృష్టానికి తోడుగా భారతీయ వనితామణుల ఉద్యోగాలపోటీ ఎక్కువైంది. ఇంటర్వ్యూలో వనితలకు ఉద్యోగాలివ్వని ఆఫీస రెవ్వరు - ? కాని మానవుడివెంట నడిచే ఆశాపాశానికి లోబడి అప్లికేషన్లు పంపినందుకే ఉన్న డబ్బు ఖర్చుచేసుకున్నాడు నారాయణరావు. ఆశకు గమ్యం; తృప్తికి నిలుకడ అంటూలేదు. ఈ రెండు అవస్థలమధ్య బ్రతకలేక చావలేక జీవితాన్ని ఈడ్చుకొస్తున్నాడు నారాయణరావు.

నిజజీవితంలో ఆశించినవి లభ్యం కానప్పుడు; పగటికలలే మానవుడికి ఆనందం కలిగిస్తాయి. కాబట్టి నారాయణరావు జీవితం అలలమధ్య తేలే నావలా, కలలమధ్య గడుపుకొస్తున్నాడు. అతని కాళ్లు చర్చివైపు అప్రయత్నంగా నడిచేయి. ప్రక్కనున్న కొళాయిలో కడుపునిండా నీరుత్రాగి; బాటప్రక్కన గులాబీచెట్టులోంచి ఓ పువ్వు తీసుకుని; వాసనచూస్తూ; ఆ బాటకు మరోప్రక్కనే ఉన్న ఓ వేపచెట్టుక్రింద నడుమువాల్చాడు.

ఫ్లిమత్ కారులోంచి దిగి నారాయణరావు శాంతిభవన్‌లో అడుగు పెట్టేడు. భర్తకోసం నిరీక్షిస్తున్న శ్యామల నవ్వు మొహంతో ఎదురు వచ్చింది. "ఏమండోయ్-! ఎంతసేపు మీ కొరకు నిరీక్షించడం-! బర్త్-డే పార్టీకి పోవాలన్న సంగతి మరచిపోయారనుకుంటున్నాను." అతను కట్టుకున్న టైని మృదువుగా సవరిస్తూ అంది శ్యామల.

"దేవిగారు ఆజ్ఞాపించడం; ఈ భర్తగారు కాదనడం-! ఏనాడైనా జరిగిందా-!" అని మృదువుగా ఆమె చుబుకంమీద చిటక వేశాడతడు. శ్యామల సిగ్గుతో కుంచించుకొని; తుర్రున పారిపోయింది. నారాయణ "శ్యామా-శ్యామాఁ" అంటూ వెంట పరుగెత్తాడు. ఏదో బల్లి చిటారుకొమ్మనుండి సరిగ్గా నారాయణ ముఖంపై పడింది. నారాయణరావు తత్తాలున లేచి; కనులు నులుముకొని పరిసరాలు గుర్తించాడు. నెత్తిపైబడిన బల్లి గబగబా చెట్టుపైకి ప్రాక్కుంటూ వెళుతూ కనిపించింది. "ఛీఁ-! పాడుకలలు; ఒక్కటైనా నిజమవుతేనా-?" అని విసుక్కొని మరలా కళ్లు మూసుకున్నాడు దరిద్రపు నారాయణరావు.

తిరిగీ శ్యామల గుర్తొచ్చింది నారాయణరావుకి; 'అవును-శ్యామల-ఛ్ఛ-ఏనాడైనా కలసి తిరిగిందా-ఆడుకుందా-?' ఆ అందమైన కళ్ళలో అహంభావం కొట్టొచ్చినట్లు కన్పడేది. ఆమె భావాలు - శరీరతత్వం ఓరకం. అయితే ఆమె భావాలు అతని భావాలతో జతకలిసేవి కావు. చిన్ననాడే తండ్రిని, కొస్త జ్ఞానం వచ్చాక తల్లిని పోగొట్టుకొని ఎటూ తోచనిస్థితిలో సతమతమవుతున్న నారాయణరావుని; మేనమామయి ఉండి అంతకష్టస్థితిలో ఆదుకోలేకపోయాడని లోకులు నిందవేస్తారనే నెపంతో, అతని మేనమామ తన పంచలోకి చేరదీశాడు. కాలం కలసిరాకుంటే ఎవరికైనా కష్టాలు తప్పవు అనేమాట నారాయణరావు విషయంలో తుచ తప్పకుండా, జరిగేవి. ప్రపంచంలో మూడువంతులు కష్టాలు; అప్పుడప్పుడు అమృత వర్షంలా కొద్దిపాటి సుఖాలు చవిమాచేడు నారాయణరావు. స్వశక్తితో; కృషితో; చదువులో విజయం సాధించడమే అతనికి లభించిన సుఖం. పేదతనం అతన్ని ఓ వేదాంతిలా మార్చివేసింది. మస్తిష్కంలో ఎప్పుడూ ఆలోచనా తరంగాలు ఉప్పెనలాపొంగి పొరలుతుంటాయి. అతని లోతు కనులకు మానవత్వం; జీవితతత్వం ఎలాంటివో తెలుసు; అర్థం చేసుకుని మరోప్రాణి మనస్సులో బాధపడకుండా ప్రవర్తించడమే అతనిధ్యేయం. తనొక పెద్దకవి; గొప్పనటుడు, ఐశ్వర్యవంతుడు; మహా మేధావికావాలనేకోరిక,అతని కలల్లో ఒకటి.

శ్యామలకు; బావ తన్ను ప్రేమిస్తున్నాడని

తెలుసు; కానీ అతను ఆమెను బాహ్యంగా ఆకర్షించలేకపోతున్నాడు. ఆమె ఊహాలో తను ప్రేమించే వయసుకాడు చాలా అందంగా ఉండాలి; నవనాగరికత ఉట్టిపడేలా అలంకరించుకోవాలి. తన మనసుకు నచ్చేలా ప్రవర్తించాలి. ఆమె బావ విషయంలో, ఆమె ఊహాలన్నిటికి అతను విరుద్ధంగా నడుచుకుంటాడు. ఆమె ఎప్పటికప్పుడు అతని కళ్ళలో నూతనత్వంకోసం అన్వేషిస్తుంది. కానీ ఆ కంటిలో బరువుగా ఏదో ఆలోచనలు సాగిపోతుంటాయ్. కేవలం ఆకర్షణలోపం చేత అతనికి ఆమె హృదయంలో ప్రత్యేకస్థానం లేకపోగా ఒక రకమయిన కసి అతనిపై ఆమెకు ఏర్పడింది.

“శ్యామా అడిగోనే - నీబావ; వేషం వేసుకు వస్తున్నాడు చూడు” అంది ప్రసూన పరిహాసపు నవ్వు ఒకటి విసరి. ఎదురుగా వస్తున్న బావను దూరంనుండి ఈర్ష్యగాచూచి; “ఈ నాఢేం ఖర్మం-! గోజా వేసే వేషమేగా అది” అంది ఆమె భరించలేనట్టు ముఖంపెట్టి “నీవైనా చెప్పకూడదటే? కాస్త శుభ్రంగా దుస్తులు వేసుకు రమ్మని” అంది ప్రసూన. “నీకు తెలియదే-! ప్రసూ మన హెచ్చరికలు చెవిటాడుముందు శంఖూదినట్లుంది; ఆయన విషయంలో నలుగురిలో నా బావ అని చెప్పుకునేందుకు కూడా సిగ్గుచేటు; తలవంపులు పడలేక చస్తున్నాననుకో” అంది మూతి అష్టవంకర్లు త్రిప్పి శ్యామల.

“పోనీ మరోసారి చెప్పిచూడు” అన్న ప్రసూన మాటలు విని, ఏదో ఆలోచించి ‘సరేన’ంది శ్యామల. ఇంతలో నారాయణరావు ఆదారిన రానే వచ్చాడు. వంచిన తలఎత్తకుండానే వాళ్ళనుదాటి నాలుగడుగులు వేశాడో లేదో- “బావా... ఓ మాట-!” అన్న శ్యామల పిలుపు వినిపించిది. వేగంగాపోతున్నవాడల్లా ఒక్కసారి స్తబ్ధుడై నిలబడి వెనక్కి తిరిగి చూడాడు. శ్యామల సాధారణంగా రావును పలుకరించదు. “ఏదోజరిగి వుంటుంది”అని అనుకున్నాడు. శ్యామల అతని దగ్గరకు విసవిసా నడచి వచ్చింది.

“బావా-! నీ కెన్నిసార్లు చెప్పాను- ఈవేషంలో రావద్దని-?” ఒక్కసారి ఆమె కనులలోనికి దీర్ఘంగాచూచి నిట్టూర్చాడు రావు. “పేదవారికి ఇంతకన్నా మంచివెలావస్తాయ్-?” ఒక్కసారి ఆమె హృదయం కొద్దిగా బాధపడింది. అతనిమీద ఎంతదయగా ప్రవర్తించాలన్నా ప్రవర్తించలేకపోతుంది. ఆమె కతడు అపకారం ఎన్నడూ చేయలేదు; హద్దుమీరి ప్రవర్తించలేదు. అయినా అతడంటే ఆమెకు ఒక విధమైన కోపం, అదో రకం కసి. “ఇంటిలో గోళ్ళు గిల్లుకుంటూ కూర్చోకపోతే - నాన్నగారి నడిగితే కుట్టించి ఇవ్వకపోయారా.” “ఎంత తేలికగా చెప్పావు శ్యామా - నువ్వు నాన్నగారిసంగతి తెలిసుండీ నన్ను ఏడ్పించాలని ప్రయత్నిస్తున్నావా? అసలు నేను ఏ వేషంలోఉంటేం నీకేం నామోషి! ఎందుకు నామీద ఇంత కక్ష-? చెప్పు శ్యామా-చెప్పు-?” అన్నాడు ఆవేశంతో. ఆమెకు తెలియకుండానే ఆమెకు కోపం వచ్చింది. “ఇక్కడ నీతో ఎవరూ కక్షలు పెంచుకోడంలేదు. కాలేజీలో చేరిన తరువాత కాస్త ఇంగితజ్ఞానంతో ప్రవర్తించాలి. నువ్విలా తయారయి వస్తుంటే “ఇతడేనా -! నీ బావ- ?” అని ఎంతమంది గేలిచేస్తున్నారో నీకేమిటి తెలుసు-? నువ్వింత శుద్ధిలేని మొద్దువని అనుకోలేదు బావా” అంది అతని కళ్ళలోని భావాలు పరికిస్తూ. “క్షమించు శ్యామా ... కాలేజీ ఫీజు కట్టేందుకుకూడా మీ నాన్న సహాయం చేయలేదు. నేను, ఏదో నలుగురికి ట్యూషన్లు చెప్పుకోవడం వలన ఆ[illegible]ండం గడిచింది. అటువంటి మీ నాన్నను నావిషయం గురించి అడగడం నాకే నామోషి అని ఊరుకున్నాను. నువ్వు ఊహించేవిధంగా విలువగలదుస్తులు ధరించడం నాబోటివాడికి అసంభవం. కేవలం అందంలో జ్ఞానం ఉందని, అశుభ్రంలో అజ్ఞానం ఉంటుందని భావించకు. జ్ఞానం,

నాగరికత; అనేవి నివురుకప్పిన నిప్పులాంటివి; వాటిని తాకితేకాని వాటి ప్రభావం తెలియదు. ఇంక ఎంతోకాలం మిమ్మల్ని బాధ పెట్టను శ్యామా-! ఈ బి. ఏ. అయిన వెంటనే ఏదైనా ఉద్యోగం చూచుకొని మీకు నాభారం తగ్గించా అని అనుకుంటున్నాను." అని అనేసి తిరిగి చూడకుండా వెళ్ళిపోయేడు. పోతున్న బావను అలాగే చూస్తూ నిల్చుండిపోయింది శ్యామల.

సాయంత్రం బీచినుండి తిరిగి వస్తున్న ప్రసూన, శ్యామలలు ఎదురుగా వస్తున్న రిక్షాను ఆపేరు. రిక్షా ఆమెదగ్గరకు వచ్చి ఆగింది. పరధ్యానంగా ఏదో ఆలోచిస్తున్న రిక్షావాలా శ్యామలను గుర్తించాడు. క్షణంపాటు అతనిహృదయం కుంచించుకుంది. నేరంచేసిన దోషిలా తలవంచుకున్నాడు నారాయణరావు. "ఏయ్ రిక్షా - ఈపని ఎన్నాళ్ళనుండి" అంది కటువుగా శ్యామల. "నీవు నాకు హితబోధ చేసినప్పటినుండి" అతని పెదవులు అస్పష్టంగా మాటలు వెలువరుస్తూ వణికేయి. "కుటుంబ గౌరవం మంటకలపా లనుకున్నావా - ?" అంది ఆమె తీక్ష్ణంగా. రావుకు కొద్ది ఆవేశం వచ్చింది. "కనీసపు అవసరాలు తీర్చుకోలేని పరువు ఉంటేనేం - లేకుంటేనేం - ?" అన్నాడు ఆమెకంటే మరీ తీక్షణంగా.

"ఛీ - ః - పరువులేని బ్రతుకు బ్రతకడంకన్నా చావడం నయం" అంటూ ఆమె చరచరా వెళ్ళిపోయింది ప్రసూనతో; ఆమె నడకలో నల్లత్రాచు బుసలుకొడుతూ వెళ్ళేదృశ్యం అతను ఊహించుకున్నాడు. లేనిదాని గురించి గేలి చేస్తారేకాని లేమిని పోగొట్టేందుకు ప్రయత్నించరేం వీళ్ళు-!" అని సణుగుకున్నాడు రావు.

"నీకీ ఇంట్లో ఉండటం ఇష్టంలేకపోతే ఇంటినుండి వెళ్ళబ్బాయ్-! అంతేకాని పరువు-ప్రతిష్ట మంటకలిపి అందరి మనసులు బాధపెట్టకు" కాళ్ళీడ్చుకుంటూ ఇంటికి చేరితే వాకిటగుమ్మంముందే సీతారామయ్యస్వరం కంచుగంటలా ఖంగున ధ్వనించింది. ఏది-పరువు-? ఏది ప్రతిష్ట. తన అవసరాలు గడుపుకునేందురు రిక్షా త్రొక్కాడు. ఇంత మాత్రానికి వాళ్ళకుపోయే పరువేమిటి-? అంతగా పరువు - ప్రతిష్టలమీద ఇష్టమున్న మనిషియితే తనకు కావలసిన ధనసహాయం చేయకూడదూ" అనుకున్నాడు రావు కోపంగా. కానీ సమాధానంగా ఏమీ చెప్పలేక తలవంచుకు నిల్చున్నాడు. "ఇప్పుడే ఖాళీచేసి వెళితే బాగుండు" ననిపించిదతనికి. కానీ తను హృదయంలో ఏదో మారుమూల ఆమెమీద ఆశలు పెంచుకొని ఉండటం వలన ఇంకా కొద్దికాలం ఓపికపడుదా మనుకున్నాడు రావు. అతని స్వప్నజగత్తులో శ్యామల అతన్ని ఆరాధించి ప్రేమిస్తుంది. అదే వాస్తవ జగత్తులో అతను ఆమెకు పాదపూజచేసి ఆరాధించినా ఆమెప్రేమ లభ్యంకాదు. ఇదే రెండు జగాల మధ్య ఉన్న తారతమ్యం.

నారాయణరావు ఓల్డ్ బుక్‌షాపుకో అమ్మివేసిన పుస్తకాలన్నిటిని; శ్యామల ఏదో పనిమీద అక్కడకు వెళ్ళి తిరిగి బుక్‌కీపరుకు డబ్బు తిరిగి ఇచ్చివేసి ఇంటికి తీసుకవచ్చేసింది. నల్లగా, పొగచూరుకట్టి; అంటీ అంటని సున్నంతో; సాలీళ్ళ అల్లికలతో; చెత్తా చెదారం నిండివున్న రూమ్‌లోనికి ప్రవేశించింది. ఎన్నడూ తనకు దర్శనం ఇవ్వని దేవి హఠాత్తుగా సాక్షాత్కరించేప్పటికి భక్తుడు ఆశ్చర్యపడి; సంభ్రమం; సందేహాలతో నిల్చున్నాడు. శ్యామల అతనికి ఆసమయంలో ఎంతో అందంగా కనిపించింది. ఆ అందంలోనే ఆమెలో కోపం గంభీరంకూడా కనిపించాయి. "ఇవిగో నీ పుస్తకాలు" అని అందించి అతని కంటిలోనికి సూటిగా చూచింది. ప్రత్యక్షమయిన దేవిముందర భక్తునిలా నిల్చున్నాడు రావు. దేవిలో అనుగ్రహపు చిహ్నాలేవి కనిపించడంలేదు. "బావా నన్నింత బాధపెట్టేకన్నా - నీవు ఈ ఇంటినుండి నిష్క్రమిస్తే మంచిది బావా-!" మరికొంత ఆశ్చ

ర్యంకలిగింది రావుకు. ప్రేమదేవతే తన్నిలా శాసించి నందు కతనిలో మూగవేదన ప్రారంభ మయింది.

"అంత బాధాకరంగా ప్రవర్తించానా - ? శ్యామా - ?" అన్నాడు బాధగా ఆమెవైపు చూడలేక ఎటో చూస్తూ. "నీ ప్రవర్తన అలాగే ఉంది; నేను ప్రోద్బలంచేసినా సంస్కరించుకోలేకపోయావు" అంది మందంగా. ఆమెకూడా కళ్ళనీళ్ళపర్యంతం కాబోతోంది. రావు కాసేపు దీర్ఘంగా ఆలోచించి గాఢంగా నిట్టూర్చి 'నేనూ ఇల్లువదలిపోదామనే అనుకుంటున్నాను'అన్నాడు. ఆమెకు కళ్ళనీళ్లు ఆగలేదు; పైటచెరగుతో కన్నీరు తుడుచుకొంటూ అనలేక, అనలేక "ఈపని తక్షణం జరిగితే...సంతోషిస్తాం" అంది. రావు తను చెప్ప వలసిన చివరిమాటలు చెప్పదలచి; హృదయాన్ని శిలగా మార్చుకొని "నీకు ఇష్టమైనపని ఏదోఒకటి నా జీవితంలో చేయదలిచాను శ్యామా; కాని నీకు ఒకే ఒక్కవిషయం చెప్పాలి. మనిషి బాహ్యంగా ఎలా అగుపించినా; అతనిలో అంతరతత్వాన్ని; మంచిని గుర్తించు శ్యామా - ! అహంభావంలో అజ్ఞానంలో మునిగి నీకు బాహ్యంగా కనిపించిందల్లా మంచిదని నమ్మకు; ఆత్మసౌందర్యాన్ని ప్రేమించటం నేర్చుకో శ్యామా" అని కండ్లు గట్టిగా క్షణంకాలం మూసికొని; కాలరును కసిగా నలుపుతూ; శ్యామల వెళ్ళిపోతున్నవైపు చూచాడు. రెండు కన్నీటిబొట్లు రాలి క్రింద పడ్డాయి.

మధ్యాహ్నం పన్నెండుప్రాంతంలో, దివాకరుడు నిప్పులు చెరిగేవేళ; అందమైన క్రొత్తబట్టలు వేసికొని; ఒక చేతిలో చిన్న సంచి; మరోకచేతిలో గులాబీ పట్టుకొని; శ్యామలగదిలోని కడుగుపెట్టేడు రావు. ఎటో చూస్తున్న శ్యామల గుమ్మంలో అలికిడి విని రావుదగ్గరకు వచ్చింది. 'నీ కోరికప్రకారం క్రొత్తగుడ్డలు కుట్టించాను శ్యామా. నీ దృష్టికి ప్రస్తుతం నేను అందంగా కనిపిస్తున్నాను కదూ!... ఎక్కడున్నా, ఏంజేస్తున్నా నీ క్షేమం కోరుతుంటాను శ్యామా. నీ బావచెప్పిన మాటలు...మరవకు; కడసారి వీడ్కోలు ఇవ్వు శ్యామా' తలుపు గట్టిగా పట్టుకొని ముఖం వాల్చేశాడు రావు. శ్యామలహృదయంలో ఏమూలో పరివర్తనం జరిగినట్లుంది. లోనికివెళ్ళి కాసేపటికి వచ్చి ఓ కవరం దించింది. "వెళ్ళు బావా" అని హృదయంలో కలిగే ఘోష భరించలేక; పరుగెత్తి మంచంమీద పడుకుని; దిండుక్రింద తలదాచుకుని విలపించింది. మూగవేదన గుండెను పిండుతుంటే భారమైన అడుగులు వేస్తూ ఆ యింటిని వదిలేడు రావు. "పీడా వదిలిందని" చేతులు దులుపుకుని హాయిగా ఊపిరి పీల్చాడు సీతారామయ్య.

కాకినాడలో అంతర్థానమయిన రావు మద్రాసు మహానగరంలో తలెత్తాడు. శ్యామల ఇచ్చిన కవర్లో 200 రూపాయలు తప్ప మరేం లేదు. అసమర్థులకు అదృష్టం ఎప్పుడూ కలసిరాదు. ఒకవేళ కలసి వచ్చినా వాళ్ళు అదృష్టాన్ని అనుభవించలేరు. అతనుచేసి వదలిపెట్టని చిన్న ఉద్యోగమంటూ లేదు. అతని నటనా సామర్థ్యానికి మెచ్చి గొప్ప వాళ్ళు ఇచ్చిన సర్టిఫికేట్లు ఏ సినిమాస్టూడియోలోను అతన్ని అడుగు పెట్టనివ్వలేదు. పాలనురుగులాంటి కాగితాలమీద సృష్టించిన కవితాస్వరాలు ఎడిటర్ చెత్తబుట్టకు దాఖలు చేయబడ్డాయ్ ! ఆశించిన ఆశయాలు; శిఖరాగ్రాలకు చేరుకోవాలని అతను నిర్మించుకున్న సోపానాలు కూలి శిథిలమయిపోయాయి. జీవితం భారమనిపించింది. మానవ జీవనం శోకపూరితమనిపించింది. "ధనం మూలం, మిదం జగత్". ఈప్రపంచంలో తినడానికి తిండి; కట్టేందుకు బట్ట; అడిగేందుకు నోరులేని అ అసమర్థుని, జీవితం కష్టసుఖాలలో బంధించి కబళిస్తోంది. అప్పటినుండి మాసినగడ్డం; చింపిరిగుడ్డలు; నిరాశాపూరిత హృదయంతో ప్రత్యక్షమయ్యాడు నారాయణరావు. అప్పటినుండి పగటి కలలతో అతను తన జీవితాన్ని సంతృప్తిపరుస్తున్నాడు. మార్కెట్టులో కుళ్ళిన ఆహారం; పంపునీళ్ళు అత



Winners of the NATARAJA Trophy
Intercollegiate Dramatic Competition, Waltair.



College Planning Forum & Social Service League



Final Year B. Sc. (M. M. P.)



Sodality of the Blessed Virgin Mary

నికి జీవనాధారాలయ్యాయి. తన కలలు నిజం కావాలని నారాయణరావు ఆశిస్తాడు. వాటికీ వాస్తవ జీవితానికీ లంకె కుదరదు.

పదిరోజులనుండి అతనికి తిండిలేదు; శుష్కించి, శోషించిపోయాడు రావు. వీధిలో విస్తళ్ళయినా దొరుకుతాయని అతని ఆశ. ఆ ఆశను నిరాశగా చేస్తూ వీధి కుక్కలు సాగనీయడం లేదు. అందుకని రావుకు కుక్కలమీద కసి; మానవులమీద కసి;... కాదు...కాదు...మానవత్వం మీద కసి. అతని పగటికలలే నిజమయితే నిరుద్యోగంతో; భగభగ, మండే కడుపులు తడుముకుంటూ బ్రతికే మానవుల బాధలు తీర్చేవాడు భగవంతు డతని విషయంలో ఎంతో నిర్దయచూపేడు.

చనిపోవాలనుకుంటూనే బ్రతుకు తున్నాడు రావు. రావుకు మరలా మెలకువ వచ్చింది. లేవాలనుకుని లేవలేకపోయాడు. జవసత్వాలు పూర్తిగా సన్నగిల్లిపోయాయి. తిరిగి దప్పిక వేసింది. గొంతు ఎండిపోయింది. నాలుకతో పెదిమలు తడుపుకుని "దా...హం-!" అని అరచేడు గట్టిగా నోటిలోంచి శబ్దం దాటి రాలేకపోయింది. ఇంతలో ఒక ఫాదరు; మరొకవ్యక్తి ఆ దారిలోపోతూ ఇతను చేసే సైగలు గమనించి ఇతనివద్దకు వచ్చారు. దాహమంటూ సైగచేశాడు రావు. ఫాదర్‌తో వచ్చిన వ్యక్తి నీరు తెచ్చేందుకు వెళ్ళేడు. ఫాదర్ రావు తలను తన తొడమీద పెట్టుకుని అతను చెప్పేదేవిటో వినేందుకు చెవివంచాడు. "శ్యామ...అన్యాయం...చేసిం..." అని వినీ వినపడని స్వరంతో అస్పష్టంగా గొణిగేడు రావు. ఆ శ్రోత కిదేమీ అర్థం కాలేదు. సూర్యుడు అస్తాద్రికి చేరేడు. దాహం తీర్చుకోకమునుపే శాశ్వతంగా నిద్రపోయాడు రావు. అతని చేతిలో వాడిన గులాబీ పూవు ఎండి బీటలు వారిన అతని బ్రతుకును సూచించింది. ఆ చెట్టుమీదనుండి ఓ పక్షి భయంకరంగా అరుస్తూ ఎగిరిపోయింది.

"ఎటుచూచినా - కనిపించే నిజమిదేరా -

కానలేవురా నీతి-ఇంతేనురా లోకరీతి-" అని రేడియోలో మానవాళికి మేలుకొలుపు గీతం వినవస్తోంది. నారాయణరావుకోసం; మునిసిపాలిటీ బండితో శవవాహకులు వస్తున్నారు. నారాయణరావు గాలిలో నిర్మించిన పేకమేడలు గాలికి కొట్టుకుపోయాయి.





# దేశంకోసం

అట్లూరి శరత్‌బాబు,
బి. యస్.సి. (ద్వితీయ)

కుమార్ చిన్నప్పటినుండి ధైర్యసాహసాలు గల వ్యక్తి కాలేజిలో అడుగుపెట్టగానే ఎన్. సి. సి.లోచేరి ఉత్తమ కాడెట్‌గాపేరొంది 'అండర్ ఆఫీసర్' అయ్యాడు. 'భారతదేశం మన దేశం. మాతృదేశరక్షణకు ప్రతియువకుడు సైన్యంలోచేరి దేశసేవ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది' అంటూ ముఖ్యమంత్రిగారిచ్చిన ఉపన్యాసం వినగానే కుమార్ ఉడుకురక్తం ఉప్పొంగినది. దుష్టచైనా సేనలను చీల్చి చెండాడాలన్నభావంతో అతనిమేను పులకరించినది. తన తండ్రి తన అభిప్రాయంతో ఏకీభవించుతాడో లేదో నన్న అనుమానంతోగూడిన ఆలోచనలతో సతమతమవుతూ ఇంటికి వెళ్ళాడు. కుమార్‌కి ఉన్నది తండ్రి ఒక్కడే. తల్లి చిన్నతనంలోనే చనిపోయింది. ఆలోచనలతో గంభీరమైన కొడుకు ముఖం చూసి 'ఏం నాయనా, అలాగున్నావు' అంటూ కారణం అడిగాడు సీతారామయ్య. 'మన భారతదేశంపై చైనా సామ్రాజ్య కాంక్షతో దండెత్తింది. శత్రువునైనా మిత్రునిగా ఎంచమని, శాంతి మార్గాలతో విజయం సాధించమని భారత ప్రజానీకానికి పూజ్య బాపూజీచేసిన ఉద్బోధను అక్షరాలా పాటించుతున్నది మనదేశం. అయితే సిరిసంపదలతో, భోగభాగ్యాలతో తులతూగే సంపన్నసమాజ నిర్మాణకృషిలో నిమగ్నమైవున్న భారతదేశంపై చైనా కత్తి కట్టింది. మన భారతదేశం ఐక్యరాజ్య సమితిలో చైనావారికి కూడా స్థానం ఇవ్వాలని చైనా తరఫున వాదించినది. కాని చైనా పయోముఖ విషకుంభంవలె తిన్నఇంటివాసాలు లెక్కపెట్టింది. అక్రమంగా, అన్యాయంగా భారత దేశంపై దండెత్తి, సస్యశ్యామలంగాఉన్న భారత దేశంలో కల్లోలం లేవదీసింది. ఈ క్లిష్టపరిస్థితులలో మన శాయశక్తులా సేవచేసి మన మాతృదేశభక్తి నిరూపించుకోవాలి' అంటూ చిన్న ఉపన్యాసమిచ్చాడు కుమార్.

"నిజమే కుమార్, నీవు చెప్పింది అర్థమైంది. దేశరక్షణనిధికి సహాయం చేయటానికి మనం కోటీశ్వరులము కాదుగదా" అన్నాడు సీతారామయ్య. "దేశానికి సేవచేయాలంటే అది ఒక్క

ధనరూపేణా మాత్రమేనని భ్రమపడుతున్నావు నాన్నా. మనకు ధనంలేకపోవచ్చు. అయితే నాకు గుండెబలం, కండబలం ఉన్నవి. నేను సైన్యంలో చేరి దుష్టచైనాను తరిమికొడ్తాను. నా ఈ కోరికను అంగీకరించి, నన్ను దీవించి పంపు నాన్నా'' అంటూ ప్రార్థనాపూర్వకంగా తండ్రివైపు చూశాడు కుమార్. అంతవరకు ఆసక్తిగావింటున్న సీతారామయ్యముఖం ఒక్కసారిగా గంభీరంగా మారిపోయింది. "ఏమైనాసరే వీల్లేదు. నువ్వు నాకు ఒక్కగానొక్క కొడుకువి. నీ ఎడబాటును భరించలేను. మోసానికి అపరశకునులవంటి ఆ చైనావారు నిన్ను బ్రతుకనీయరు. ఇటువంటి పిచ్చికోరికలు ఎన్నడూకోరకు'' అంటూ విసురుగా వీధిలోకి నడిచాడు సీతారామయ్య. కుమార్ మిగుల నిరాశ చెందాడు. దేశసేవచేయాలన్న కోరిక అతన్ని గాఢంగా పట్టుకొని పీడించసాగినది. చివరకు ఒక నిర్ణయానికివచ్చి తన గదిలోకివెళ్ళి తన బట్టలను ట్రంకులోకి సర్దుకొని ఒక కాగితంమీద ఉత్తరం వ్రాయసాగాడు.

ప్రియమైన తండ్రిగారికి,

నేను మీ అంగీకారము లేకుండా సైన్యంలో చేరాలని వెళ్ళుతున్నందులకు మీకు నాపై చాలా కోపంరావచ్చు. కాని, నా మాతృదేశానికి సేవ చేయాలన్న కోరిక నన్ను గాఢంగా పీడించుచున్నది. కనుక మీతో చెప్పకుండా వెళ్లుతున్నందులకు నన్ను మన్నించ ప్రార్థన.

ఇట్లు,
మీ కుమార్.

అని వ్రాసి భోజనం ముగించి, నిద్ర కుపక్రమించాడు కుమార్. అర్ధరాత్రి నిద్రనుంచి మేల్కొన్న కుమార్ తను వ్రాసిన ఉత్తరము తన గదిలోని టేబిల్‌పై తండ్రికి కనబడేలాఉంచి, తన పెట్టెను చేతబట్టుకొని చివరిసారిగా తండ్రికి నమస్కరించి గాఢనిశీధిలోకి నడచిపోయాడు.

కుమార్ ఎన్. సి. సి. సర్టిఫికేట్లుచూసి వెంటనే సైన్యంలో చేర్చుకొన్నారు. ఇతని ఉత్సుకతను, శక్తిని, పట్టుదలనూ గమనించిన అధికారులు కుమార్‌ని యుద్ధరంగానికి పంపారు. లెక్కకు ఒక్కడైనప్పటికి దెబ్బకు పదిమంది చైనీయులను చంపుతున్న కుమార్‌ని చూసి అధికారులు అతనిని మేజర్‌గా నియమించారు. ఆరోజు నీఫాయుద్ధరంగానికి రక్షణమంత్రిగారు స్వయంగా పరిశీలించి భారతసేనలో శౌర్యధైర్యాలు నూరిపోయటానికి వచ్చారు. అసమానమగు ధైర్యసాహసములుగల మేజర్ కుమార్‌ని మంత్రిగారి పరిరక్షణకు నియమించారు. మంత్రిగారి డేరా, సైనికుల డేరాలకు కొంచెము దూరంలో ఉన్నది. మంత్రిగారి డేరా బయట ఏకాంతముగా కుమార్ తనను గురించి తన తండ్రి ఏమనుకుంటున్నాడోనని ఆలోచిస్తూ, మరుసటిరోజు తన క్షేమసమాచారములు తెల్పుతూ లేఖ వ్రాయాలని నిశ్చయించుకొన్నాడు. ఇంతలో అతని వెనుక ఏదో అలికిడి కాగా వెనుతిరుగబోయాడు. కాని అతని తలపై బలమైన కర్రదెబ్బ పడింది. ఆ దెబ్బకు తట్టుకోలేక స్పృహతప్పి పడిపోయాడు కుమార్. ముగ్గురు చైనా ముష్కరులువచ్చి కుమారుని మోసుకుపోసాగారు. కొంతదూరము తీసుకొనివెళ్ళిన తర్వాత వారిలో ఓ వ్యక్తి 'భాయ్ చీనాంగ్ నువ్వు త్వరగా వాడిబట్టలు ధరించి మంత్రివద్దకువెళ్ళు' అంటూ కుమార్ దుస్తులు ఊడదీసి, వాటిని చీనాంగ్‌చే ధరింపజేసి అతనిని మంత్రిగారి డేరా వద్దకు పంపించారు. స్పృహతప్పిఉన్న కుమార్ కాళ్ళు, చేతులు త్రాళ్ళతోకట్టి, అతని నోటిలో గుడ్డలుకుక్కి వారు వెళ్ళిపోయారు. కొంతసేపటికి కుమార్‌కి స్పృహవచ్చి చుట్టూ కలియజూచాడు. కుమార్ యూనిఫారమ్ చైనీయులు తీసివేయడం చేత చలికి ఒళ్ళు గడ్డకట్టుకుపోతున్నది. చైనీయుల మోసం గుర్తించి, మంత్రిగారి కాపదరాకుండా కాపాడాలని తన బంధనాలు విప్పుకోటానికి ప్రయత్నించసాగాడు. దొర్లుకుంటూ ఒకపెద్ద

రాతివద్దకువెళ్ళి తన రెండుచేతుల మధ్యనున్న త్రాటిని దానికేసి రుద్దసాగాడు. చేతులు విపరీతముగా నొప్పులు పుట్టినప్పటికి లెక్కచేయక రుద్దగా, రుద్దగా త్రాడు కొంచెము కొంచెముగా విడిపోసాగింది. చేతులుత్రాడు పూర్తిగా తెగిన తర్వాత సంతోషముతో నోటిలోని గుడ్డలను తీసివేసి కాళ్ళకున్న బంధములను విడిపించాడు. చేతులనుండి కొద్దిగా రక్తం వస్తున్నప్పటికి లెక్కచేయక మంత్రిగారి డేరావైపు వేగంగా పరిగెత్తసాగాడు మేజర్ కుమార్.

ఇక్కడ నిద్రపోతున్న మంత్రిగారి గుండెలకు తుపాకి ఆనగా వారు ఉలిక్కిపడిలేచి ఆ వ్యక్తిని తేరపారచూచారు. 'మర్యాదగా లొంగిపొండి మంత్రిగారు ఇకమీరు మా చైనాదాసులు. ఇండియాను మా బానిసదేశంగా చేసుకుంటాము' అంటూ వికటాట్టహాసం చేశాడా ఆగంతకుడు. "మోసం నువ్వు మా మేజర్ కుమార్‌వి కావా? ద్రోహం" అంటూ ఆ వ్యక్తిని పరిశీలించి కుమార్ దుస్తులలో ఉన్న చైనీయుడని నిర్ధారణ చేసుకొన్నారు మంత్రిగారు. "హూ! మాటలు చాలించు. యుక్తితో శత్రువులను జయించటం మా చైనీయులకు వెన్నతో బెట్టిన విద్య. ఇక మిమ్మల్ని విడిపించటం ఎవ్వరికీ శక్యంకాదు" అంటూ మంత్రిగారిని ముందుకు త్రోశాడు ఆ చైనీయుడు.

ఇంతలో కుమార్‌వచ్చి ఆ చైనీయునితో కలబడ్డాడు. అర్ధనగ్నంగా, గాయాలతోనున్న కుమార్‌ని చూచి సంభ్రమాశ్చర్యములతో నిల్చుండిపోయారు మంత్రిగారు. వారిరువురు కొద్దిసేపు భీకరపోరాటాన్ని సాగించిన పిదప కుమార్ కొట్టిన బలమైన దెబ్బలకు ఆ చైనీయుడు మరణించాడు. రక్తసిక్తమైన శరీరంతో గాయాలతో కుమార్ లేచి "మోసం చేసేవారిగతి ఇంతే" నని మంత్రిగారికి జరిగిన వృత్తాంతమంతా చెప్పి అక్కడే చలన రహితంగా పడిపోయాడు. కుమార్‌ని తేజ్‌పూర్ ఆస్పత్రిలో చేర్పించారు. క్రమంగా కుమార్ కోలుకొని మామూలుమనిషి అయ్యాడు. రక్షణమంత్రిగారిప్రాణాలు కాపాడినందులకుగాను కుమార్‌కు "మహావీరచక్రము" నిచ్చి సత్కరించినది భారతప్రభుత్వం. తనతండ్రిని చూడాలనే ఉత్సాహంతో కుమార్ తన స్వంత ఊరు ప్రయాణమయ్యాడు. ఇంటికివెళ్ళి తండ్రి కాళ్ళమీదపడి "నీ మనస్సును కష్టపెట్టినందుకు క్షమించునాన్నా" అంటూ అశ్రువులు రాల్చాడు. "లే నాయనా నీవు చేసిన ఘనకార్యం పేపరులో చదివాను. నీ వంటివాడు నా కొడుకు కావటం నా పూర్వజన్మ సుకృతం" అంటూ కుమార్‌ని లేవనెత్తి గాఢంగా హృదయానికి హత్తుకున్నాడు తండ్రి సీతారామయ్య. తండ్రి కౌగిలిలో తనువును మరచి పరవశించాడు తనయుడు.



# విషవలయం



రచన : ఏ. వి. బి.
బి. యస్. సి. (తృతీయ కక్ష్య)

సాయం సమయం దాటిపోయింది. నగరమంతా మత్తుగా దీపాలు వెలిగాయి! కొలబాదీవి రోడ్డుపై జనం ఎప్పుడూ ఎక్కువే. అక్కడి ప్రదేశం రంగురంగుల దీపాల కాంతితో, వింత శోభతో ప్రకాశించుతున్న జనంతో విలసిల్లుతోంది. బొంబాయిరోడ్లు అందంగా కనిపించుతాయి రాత్రిళ్లు.

నున్నగావున్న రోడ్డుపై కారు ప్రశాంతంగా వెళ్తోంది. కారుదీపాలు వీధిదీపాలతో పోటీపడి చిత్తవుతున్నాయి. వెళ్తున్న కారు యాంత్రికంగా ఆగిపోయింది.

'హల్లో రాజ్ ఆవ్...ఆవ్' అంటూ కారులో నుండి పిలుపులు పిలిచాయి. కారు తిన్నగా రాజు వద్దకు వచ్చింది.

రాజు మధును చూడక దాదాపు ఎనిమిది సంవత్సరాలు దాటాయి. రాజు వూహకు అందలేదు మధు. తెలియని చిన్నతనపు బాంధవ్యం మనసును కౌగలించుకుంది. మధు జీవితపు కొద్ది పరిచయం రాజు మనసులో మెదలింది.

మధు పుట్టగానే తండ్రిని కోల్పోయాడు. మిడిల్ స్కూలు జీవితంవరకు తల్లితో వున్నాడు. తరువాత తల్లి ప్రేమకు కూడా నోచుకోలేదు. తనకున్న రెండెకరాల ఆస్తితో మేనమామ ఇంట్లో వుంటూ స్కూలుఫైనలువరకు వచ్చాడు. స్కూలులోనే తనతో పరిచయమైంది. అదే స్నేహంగా మారింది. స్కూలుఫైనల్ లో స్కూలులో మొత్తంపై మంచిమార్కులతో పాస్ అయ్యాడు. తరువాత కాలేజీలో చేరాలనే సంకల్పంతో మేనమామను చదివించమనికోరాడు. అందుకు మధు మామ వున్న ఆస్తి హస్తగతం చేసుకొని ఖర్చుల క్రింద అయిపోయిందని ప్రచారం లేవదీసి మధుని ఇంట్లోనుండి వెళ్ళగొట్టాలని ప్రయత్నించాడు. కాని మధు లెక్కలు చూపమని ఇరుగు పొరుగు సమక్షాన అడిగి చివరకు మూడువేలరూపాయలతో ఆ కూపంనుండి బయటపడ్డాడు.

తనతోపాటే కాలేజీలో ఇంటర్ లో చేరాడు. కళలంటే మధుకి విపరీతమైన అభిలాష. చిత్రలేఖనం, ఫొటోగ్రాఫి విడిగా నేర్చుకున్నాడు. రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. ఇంటర్ ఫస్టు క్లాసులో పాస్ అయ్యాడు. తరువాత పైచదువులకు వెళ్ళాలనుకున్నాడు కాని, డబ్బులేకపోవడం వల్ల ఆ కోరిక కోరికగానే నిలచిపోయింది. డబ్బులేనివాని తెలివిచూసి వుద్ధరించేవాళ్ళెవరుంటారు?

ఉద్యోగానికై అన్వేషించాడు. తేలికగా

వుద్యోగాలు దొరికేకాలం పోయిందని తెలుసుకున్నాడు. నిరుద్యోగిగా వుండలేకపోయాడు. ఎక్కడికైనా వెళ్ళాలని నిశ్చయించుకొని తన వద్దకు వచ్చి కొద్దిపైకం అర్థించాడు. తను కాదనలేకపోయాడు. తన వద్దనున్న పైకం ఇచ్చి, తాత్కాలిక పరిస్థితులతో జీవితాన్ని పాడుచేసుకోవద్దని సలహాయిచ్చి బాధతో సాగనంపాడు. కొన్ని రోజులవరకు మధు గురించి తనకేమి తెలియదు. ఉన్నట్లుండి ఒక నెల తరువాత మనియార్డరు వచ్చింది. ఆశ్చర్యంగా తీసుకున్నాడు. మధు పంపించాడు. వెనక త్రిప్పిచూడగా 'మధు. బాంబే' అని వుంది. తను వూహించని ప్రదేశానికి వెళ్ళినందుకు బాధతో స్తబ్ధుడైనాడు తాను. అంతే! తరువాత మధు ఏమైనాడో తనకు తెలియదు.

"ఏరా! అలా ఆలోచిస్తూ చూస్తున్నావేమిటి? నేనురా! రాజు! మధునురా... కార్లో ఎక్కు" అంటూ మెత్తగా కండ్లు తెరుస్తూ చూచి మధు రాజును కార్లోకి లాగాడు.

అతని ఆలోచనలు ఆగిపోయాయి.

రాజు వెనకసీట్లో కూర్చోక తప్పింది కాదు. మధు చేతిలోవున్న స్టీరింగు అతని ప్రక్కనవున్న యువతి తీసుకుంది.

ఆమె అందంగా తెల్లగా వుంది. స్లీవ్ లెస్ బ్లౌజు. దానికితగ్గ అందమైన ఖరీదైన టెరిలిన్ చీరలో వుంది ఆమె.

మధు అందమైన విలువైన సూటులో ఆకర్షణీయంగా వున్నాడు.

"ఎన్నాళ్ళకు కనిపించావు? ఎంతగా మారిపోయావు" అన్నాడు రాజు పట్టరాని ఆనందంతో ఆశ్చర్యంతో.

"దానికేంగాని! అసలు నీ వెందుకు వచ్చావు బాంబేకి?" మత్తువాసన గుప్పుమంది తియ్యగా.

"ఏదో హిందుస్థానీ కంపెనీలో ఇంటర్వ్యూకి రమ్మంటేను".

"ఇంకా ఉద్యోగ ప్రయత్నాల్లోనే వున్నావన్నమాట!?"

"కాదురాబాబూ! ఉద్యోగం చేస్తున్నాను ఇంకొంచెం పెద్దఉద్యోగమని"

"ఛీ! వుద్యోగాల్తో బాగుపడే రోజులా ఇవి. వుద్యోగంచేస్తే లంచం తీసుకొని, వ్యాపారంచేస్తే ప్రజల్ని డిసీవ్ చేసి సంపాదించాలి డబ్బు. కాలం మారింది. మంచికి విలువ వుండడంలేదురా భాయ్!"

"అసలు నీ విక్కడేం చేస్తున్నావు?"

"పెద్ద బిజినెస్ చేస్తున్నాను కాని భయంకరమైంది."

గట్టిగా నవ్వాడు మధు.

రాజుకు అర్థమవలేదు. సందిగ్ధంలో పడ్డాడు.

అట్టే వేగంలేకుండా కారు ప్రశాంతంగా వెళ్తూంది. కారు నడుపుతున్న యువతి మెల్లగా మెడను త్రిప్పి రాజువైపు అదోలాచూసి... అందంగా నవ్వి అడిగింది.

"యే ఆఫ్ కా నయా ఏజంట్, సాయాద్?"

("ఇతను మీ క్రొత్త ఏజంటు అనుకుంటా?")

"నోనో! యే మేరా బచ్ పన్ కా దోస్త్ హై."

(లేదు ఇతను నా చిన్నప్పటి స్నేహితుడు.")

అన్నాడు మధు. ఆమె నవ్వి వూరుకుంది.

రాజులో సందేహాలు అలుముకున్నాయి. కాని వాటికి అతీతుడు కాకుండా మధుని ప్రశ్నించాడు చిన్నగా ఆమెకు వినిపడకుండా, "ఈమె ఎవరు?"

"ఫరవాలేదు! గట్టిగా మాట్లాడు ఈమెకు తెలుగురాదు. ఈమె మా బిజినెస్ ప్రొప్రయిటర్. నేను మేనేజర్ని, ప్రస్తుతం ఈమె నేను కలిసే వుంటున్నాం."

రాజుకు మధూవాలకం అవగతమవలేదు. అర్థమవలేదు. అతన్ని గురించి తెలుసుకోవాలనే వాంఛ విపరీతమైంది. మళ్ళీ ప్రశ్నించాడు. మధు రాజువైపు అదోలా చూశాడు.

చిన్ననాటి జీవితం కష్టాలతో దాటింది. ప్రస్తుతం సుఖాలబోటులో ప్రపంచపు తటాకంలో విహరిస్తున్నట్లనిపించింది మధుకు.

జీవితమంతా వలయమైతే దానిచుట్టూ తిరిగి, చివరకు కండ్లుకానక విషపుమార్గాన్ని అనుసరిస్తాడు మానవుడు.

మధుకుకూడా అలానే అనిపించింది.

"చెప్తాను కాని! నీవు ఎవ్వరికి చెప్పనని మాట ఇవ్వాలి."

సరేనని ఒప్పుకున్నాడు రాజు.

మధు పైపుముట్టించి తన స్వీయకథ చెప్పడం మొదలెట్టాడు.

"చాలా కష్టంమీద బొంబే చేరుకున్నాను. కాని ఉద్యోగం దొరకడం ఒక సమస్యగా మారింది. చివరకు ఒక ప్రెస్‌లో కంపోజర్‌గా కుదిరి ప్రెస్‌వర్కు బాగా నేర్చుకున్నాను. కాని బొంబేలో ప్రెస్ ప్రొప్రయిటర్ ఇచ్చే నూటా యాభైలో బ్రతకడం దుర్భరమైంది. బొంబే జీవితాన్ని కష్టాలతోనే అవగాహనం చేసుకున్నాను. దాదాపు ఒక సంవత్సరం గడిచింది...

ఒకనాడు చౌపాతి బీచ్‌లో షీలాతోను, ఆవిడ వెంటవున్న సింగ్‌తోను విచిత్రంగా పరిచయమైంది. వారు ఫోటో దీసుకోడానికి కెమెరాతో వచ్చారు. నేను వారిదగ్గర్లో హ్యాంగింగ్ గార్డెన్సు వద్ద చతికిలపడి ఏదో నా జీవితాన్ని గురించి ఆలోచిస్తున్నాను. అంతలో వారు నన్ను కేకవేశారు రమ్మని. సందిగ్ధంలో వారివద్దకువెళ్ళి విషయం అవగాహనం చేసుకొని ఒకఫోటోకి బదులు నాలుగు ఫోటోలుతీసి నేనే డెవలప్‌చేసి, ప్రింట్‌చేసి ఇస్తాను ఏదైనా స్టూడియోకు తీసుకొని వెళ్ళండని అర్థించాను. మిస్ షీలా కరుణతో నా కోరిక తీర్చింది. సింగ్ నా గురించి అడుగగా అంతా పూసగ్రుచ్చినట్లు తెలుపుకున్నాను. పిదప సింగ్ తనవద్ద వుండి దొంగనోట్లు చెలామణి చేయమని చెప్పారు. మొదట భయపడ్డాను. కాని చివరకు పరిస్థితుల ప్రాబల్యంమూలాన ఒప్పుకున్నాను. వారి బిల్డింగ్‌కు తీసుకొనివెళ్ళి అంతా ట్రయినింగ్ ఇచ్చి ఇతర రాష్ట్రాలకు అనుభవజ్ఞులైన ఏజంట్ల వెంట పంపారు. అలా ఏజెంటుగా నాలుగు సంవత్సరాలు హాయిగా జీవితం గడిపాను..." అంటూ ఒక్కక్షణం ఆగి మళ్ళీ తల భారంగా వుంది తరువాత చెప్తాను. మొదట మా రెసిడెన్సుకి రా" అంటూ మధు తన గత జీవితాన్ని సగంలో ఆపాడు.

రాజు తెల్లబోయి వింటున్నాడు.

మధు మాటను కాదనలేక పోయాడు.

డ్రైవింగ్ చేస్తున్న మిస్. షీలా చిన్నగా నవ్వింది. కారు మార్గంమారింది.

తిన్నగా కారు ఒక భవనంముందు శబ్దం చేసుకుంటూ పోర్టికోలో ఆగింది. చుట్టుప్రక్కల అందమైన మొక్కలతో, చెట్లతో అందంగా వుద్యానవనంలా వుంది. తియ్యని ఇంగ్లీషు సంగీతం భవనంనుండి వినిపిస్తూంది.

రాజు మధువెంట కారులోనుండి దిగాడు. షీలాముందుగా నడుస్తూంది, రాజు మధులు ఆమెను అనుసరించారు. భవనంముందు భాగం అందంగా దీపాలతో అలంకరించబడివుంది. గోడలకు నోటీసులు కూడా వున్నాయి. మెట్లెక్కి తిన్నగా పై భాగాన్ని చేరుకున్నారు. అది ఒక క్లబ్ గదిలా విశాలంగా వుంది. దానిలో టేబుల్స్, కుర్చీలు అమర్చి వున్నాయి. అక్కడక్కడ తూలుతూ యువకులు కొందరు కూర్చొని సంగీత మాధుర్యాన్ని ఆస్వాదిస్తూన్నారు. కొంతమంది యువకులు తూలుతూ ముందుకువచ్చి

"గుడ్‌నైట్ మధుజీ!"

"గుడ్‌నైట్ మేడమ్!" అంటున్నారు.

మధు షీలా మూడవభాగంపైకి చేరుకున్నారు.

రాజు వాళ్లను అనుసరించాడు అయోమయంగా.

మూడవ అంతస్తు అద్దాలతో, దీపాలకాంతిలో అందంగా విరాజిల్లుతున్నది.

హాలు తరువాత గదిలోనికి ప్రవేశించారు అందరు.

రాజు ఆశ్చర్యంతో అంతా పరీక్షగాచూస్తు న్నాడు. షీలా మధు ఒకరిప్రక్క ఒకరు కూర్చు న్నారు. వారికి ముందున్న సోఫాను రాజు ఆక్ర మించాడు.

మధు ఎవరినో కేక వేశాడు.

పెద్దహోటల్ లో మాదిరిగా బేరర్ లాంటివాడు బ్రాందీసీసాలు గ్లాసులు ఒక ట్రేలో పెట్టుకొని ప్రత్యక్షమయ్యాడు.

టేబుల్ పై గ్లాసులు వుంచి బ్రాంది పోస్తు న్నాడు...

బ్రాంది కమ్ సెప్టెంబరు సంగీతంలా, అమ్మా యిల అందమైన నవ్వులా శబ్దంచేస్తూ గ్లాసుల్లో నిండిపోయింది.

మధు ఒక గ్లాసు సేవించాడు.

రాజుకు ఒక గ్లాసు ఆఫర్ చేశాడు.

కాని రాజు తనకు సహించదు అలవాటు లేదని నిరాకరించాడు.

షీలా మధు గట్టిగా నవ్వారు.

"క్యా అజబ్ ఆద్మీహై" అన్నది షీలా.

తిరిగి రెండవగ్లాసు ఖాళీ చేశాడు మధు.

రాజు విస్తుపోయిచూస్తూ పూరకుండిపోయాడు.

"మై చెల్తి హుం డార్లింగ్" అంటూ లేవ బోయింది షీలా. మధు చేయిపట్టి ఆపి రాజును షీలాకు పరిచయం చేశాడు హఠాత్తుగా జ్ఞాపకం వచ్చిన వాడిలా.

మిస్. షిలా నవ్వుకుంటూ తనగదిలోకి వెళ్ళింది.

మధు రాజులమధ్య నిశ్శబ్దం తాండవిస్తూంది. పైన ఫ్యాను రివ్వున తిరుగుతూ చల్లనిగాలి ప్రసా దిస్తుంది.

"ఇది..." అన్నాడు రాజు సందేహంగా.

"ఇదే మేముంటున్న యిల్లు ఏం బాగులేదా?"

"చాలా బాగుంది. క్రింద క్లబ్ లా వుందే".

"అవును! ఇదే మా బిజినెస్. బ్రాందీ అమ్మడం బయటికి తెలిసే బిజినెస్." అంతలోనే ఫలహా రాలు వచ్చాయి. ఇద్దరు సేవించారు.

కొద్ది క్షణాలు తర్వాత ఒకడు వచ్చి.

"బాస్ అరుణ్ వచ్చాడు."

"యస్ కమిన్."

"బాస్! వహీద్ పట్టుబడ్డాడు బాస్." అన్నాడు వణుకుతున్న కంఠంతో ఆ వచ్చినవ్యక్తి. మధు ఉగ్రుడయ్యాడు.

ఇప్పుడేంచేయమంటావు? ఎందుకు అంత నిర్ల క్ష్యంగా ప్రవర్తించారు...వాట్ కెన్ ఐ డూ నా?...గో అండ్ హేంగ్ యువర్ సెల్ఫ గెట్ అవుట్" అన్నాడు అధికార స్వరంతో.

వచ్చినవాడు బెదురుతూ వెనక్కి వెళ్ళి పోయాడు.

మధులేచి పచార్లుచేస్తూ ఆలోచిస్తున్నాడు.

"నేను వెళ్తున్నాను మధు." అంటూ వెళ్ళి బోయాడు.

మధు మత్తు సాంతం దిగిపోయింది. స్నేహితుని చేయి పుచ్చుకొని కూర్చోపెట్టాడు. పైపు వెలిగించి

ఇది మామూలే! మాకేం కొత్తకాదు! భయ పడకు."

చాలావరకు ఇద్దరు నిశబ్దంగా వున్నారు. రాజు నిశబ్దాన్ని భేదించుతూ నీ గత జీవితం సగంలో ఆపావు" అన్నాడు,

"అవును! కాని అంతా అయోమయంగా వుంది."

"........."

"చూశావుగా! క్రయిం బ్రాంచిలో కొత్త ఇన్ స్పెక్టర్లు వచ్చారు. మా ఏజెంట్సుని పసి గట్టారు. కొంతమంది పట్టుబడి పోతున్నారు." అన్నాడు చిరాగ్గా విచారంగా పైపుపొగ వదుల్తూ తిరిగి ప్రారంభించాడు అటూ ఇటూ తిరుగుతూ...

"నేను బాస్ వద్ద అనగా సింగ్ గారివద్ద నాలుగు సంవత్సరాల అనుభవం సంపాదించాను. మాదొంగ నోట్లనుబాగా చెలామణి చేశాను. గట్టివాణ్ణి అని పించుకున్నాను. కాలం ఒకమాదిరిగా నడవగా



Final Year B. Com.



Final Year B. A. (Economics)



Final Year B. Sc. (M. P. C.) Section I



Final Year B. Sc. (M. P. C.) Section 2

నాకు షీలాకు మధ్య మొదటినుండి ఒక విధమైన అనురాగం, అప్యాయత, ఆత్మీయత అంకురించి క్రమముగా రూపొందాయి.

నాకు ఒక యువతితో సంబంధం ఏర్పడింది. ఆమెతో తిరగవద్దని ఆమె సి. ఐ. డిపార్టుమెంటు నియమించిన యువతి అని ఆదేశించాడు బాస్. కాని ఆమె సాంగత్యాన్ని వదులుకోలేకపోయాను. బాస్ నన్ను ఉద్యోగం నుండి తీసేయాలను కున్నాడు. కాని వుద్యోగంనుండి తీసేస్తే తను గుట్టు బయటపెడతానేమోనని అంతం చేయాలని నిశ్చయించుకున్నాడు. ఈ విషయం తరువాత షీలావల్ల తెలిసింది.

ఒక రోజు రాత్రి షీలా నేను రాత్రి ప్రొద్దు పోయేవరకు మాట్లాడుతూ వున్నాము. దాదాపు ఒకటిదాటి వుంటుంది. తప్పతాగి బాస్ షీలాగది లోకి ప్రవేశించాడు. నేను అక్కడ ఉండడం చూసి ఉగ్రుడయ్యాడు. కొట్టబోయాడు. తప్పించు కొని వెళ్ళిపోయాను. కాని రెండవరోజు షీలా చెప్పింది. తమపై అపోహపడి రాత్రి తన్ను కొట్టా డని నన్ను రాత్రికి పిలిపించి చంపాలను కున్నా డని కూడ చెప్పింది. నేను సిద్ధంగానే వున్నాను. రాత్రికి బాస్ ఆజ్ఞప్రకారం వెళ్ళాను. లెక్కలు చూపించమన్నాడు. నా ఫైలు తీసి దొంగనోట్లు, వాటిని మార్చిన నోట్ల లెక్క చూపెట్టాను. కాని దాదాపు నాలుగువేలు లెక్క తేలలేదు. ఆ సొమ్ము ఏదన్నాడు. లేదన్నాను. ఖర్చయిందన్నాను. దానిపై ఒకదానికి ఒకటి ఘర్షణపడి, వివాదం పెరి గింది. మొదటే ప్లాను వేసుకొనివుండడం మూలాన పిస్టల్ తీసి గురిచూసి పేల్చాడు. నేను తప్పించు కొని తిరిగి పేల్చాను. అంతే! బాస్ గుండెల్లో నుండి బుల్లెట్ దూసుకొనిపోయింది. చివరిదశలో నన్ను దగ్గరగాపిలిచి "వ్యాపారం గుట్టుగా నడప మని, తను షీలాకు చాలా అన్యాయం చేశానని, తన తరువాత పోలీసుల చేతుల్లో పడకుండా కాపాడమని" చెప్పి ప్రాణాలు వదిలాడు. నేను

షీలా బాస్ పైపడి దుఃఖించాము. తరువాత శవాన్ని నగరానికి దూరంగాచేర్చి తిరిగి మా గృహానికి వచ్చేశాము. ఇప్పటివరకు అపరాధ పరిశోధన శాఖవాళ్లు సింగ్ చావు గురించి అన్వేషిస్తూనే వున్నారు.

నాకు అంతవరకు మిస్ షీలా గురించి వివరంగా తెలీదు. ఆమె బెంగాలియువతి. ధనవంతురాలు. బాస్ సింగ్ వెంట కలకత్తానుండి బొంబేకి చాల ధనంతో వచ్చేసింది. అతన్తో సుఖపడిం దేమిలేదు. పైపెచ్చు భయంకర జీవితాన్ని గడిపింది. బాస్ తరువాత బాస్ అంతవాణ్ణి నేనే గనుక నన్ను షీలా బాస్గా ప్రకటించింది. అప్పటినుండి షీలా నాతోనే వుంటున్నది.

నేనే ప్రస్తుతం దొంగనోట్లు ముద్రిస్తున్నాను. వ్యాపారం మెరుగునపడింది. కాని సి.ఐ. శాఖవారు మా ఉనికి తెలుసుకొన్నారు. మా ఏజెంట్లు చాలా మంది పట్టుబడ్డారు. ప్రస్తుతం కొంతమందే వున్నారు. అంచేతే నిన్ను చూచినపుడు షీలా కొత్త ఏజెంటా అని ప్రశ్నించింది". కొద్దిక్షణాలు ఆపితిరిగి ప్రారంభించాడు.

"ఈ వ్యాపారం సముద్రంలో సుడిగుండం లాంటిది, ఈ ఐశ్వర్యానికి లోబడి ఈ విషవల యంలో దూకితే ఇక బ్రతుకంతా మునుగుతూ తేల్తూ గుండ్రంగా తిరుగుతూ అధః పాతాళానికి దిగజారిపోవలసిందే!! కాని ఈ వలయంనుండి బయట పడరాదా? అంటావేమో! దీనివల్ల నా ఏజెంట్లకు ముఖ్యంగా షీలాకు ద్రోహంచేసినవాడ నవుతాను. నేను చేస్తున్నది శిక్షార్హమైన పని. కాని వున్న నాలుగురోజులు ఈ జీవితాన్ని ఇలానే గడపాలనుకున్నాను...ఇప్పటికే సి. ఐ. శాఖ వారికి మా ఉనికి తెలిసిపోయింది. త్వరలో నేను కూడా పట్టుపడవచ్చు...నేను నా భయంకర జీవి తాన్ని ఎవరికైనా విన్నవించుకుందామను కొన్నాను. కాని ఆత్మీయులెవరూ లేరు. ఈ నాటికి నా చిన్ననాటి స్నేహితుడివి నీవు నా

జీవితకథను విన్నావు. నాకు చాలా తృప్తిగా వుంది, నా మనసు తేలికగావుంది'' అన్నాడు మధు తెలియని తృప్తితో. రాజుకు మధు జీవితం బోధ పడింది. ఆ జీవితం ఎంత భయంకరమైందో ముందే అతడు గ్రహించాడు. ఆ దారినుండి తొలిగించా లనే ఆశతో "చూడు మధు! చిన్నప్పటినుండి నీ జీవితమార్గం విచిత్రంగా సాగింది. నీవు పరిస్థి తుల ప్రభావంవల్ల ఈ వలయంలో చిక్కు కున్నావు. అలాంటప్పుడు చేసినదానికి పశ్చా త్తాపపడుతూ బయట పడడం నీ విధి, నీ ధర్మం. నీవల్ల ఏమి ఎరుగని ప్రజలు, దొంగనోట్లవల్ల పట్టు బడుతున్నారు. నీ ఏజెంట్లు నీవు చూపే ధనాన్ని ఆశించి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. నీ వల్లె నీ బాస్ ప్రాణాలు వదిలాడు. వదులుకో మధూ! ఈ పాపపు ఐశ్వర్యాన్ని వదులుకొని నీ మార్గాన్ని మార్చుకో.'' అన్నాడు.

"విడువలేనురా, ఈ ఐశ్వర్యాన్ని వదలలేను.'' అన్నాడు మధు బాధగా.

"నేను వెళ్తున్నాను,'' రాజు లేచాడు.

"ఎక్కడికి?''

"నేను వుంటూవున్న లాడ్జికి, రేపే బొంబే నుండి వెళ్ళిపోవాలి.''

"ఇవ్వాల్టికి ఇక్కడే వుండిపో.''

"నీ ఆతిథ్యానికి సంతోషించాను. పైపెచ్చు నీ జీవితాన్ని తెలుసుకోగలిగాను చాలు కడుపు నిండింది,'' అంటూ ముందుకు కదిలాడు రాజు.

"రాజు ఆగరా! ఇదో సూట్ కేసులో చాలా ధనం వుంది. నీకన్న నాకు దగ్గరవాళ్ళు ఎవరు లేరు తీసుకో'' అంటూ అమాయకంగా గదిలో నుండి తీసుకొనివచ్చి ఇవ్వబోయాడు మధు. మధు స్వభావానికి ఆశ్చర్యపోయాడు రాజు! భయంగా మధువైపు చూశాడు!

"ఇవి దొంగనోట్లనుకున్నావా! కాదు... కాదు మంచివి నా మాటమీద నీకు నమ్మకము లేదా?'' వణుకుతున్న కంఠంనుండి బాధగా మాటలు వినపడ్డాయి. రాజు అదోలా భయంగా చూశాడు.

"నీ ఆతిధ్యానికే కృతజ్ఞుణ్ణి, పైపెచ్చు ఇవెం దుకు వద్దు...చాలా థ్యాంక్స్'' అంటూ మెట్లు దిగి చకచక వెళ్ళిపోయాడు రాజు.

మధు స్తబ్ధుడై అక్కడే నిలబడ్డాడు. అప్పుడే వచ్చిన షీలా అతనివెనకే నిలబడిచూస్తూ వుండి పోయింది.

* * * *

కొద్దిరోజుల తర్వాత...ఒకనాటి ఉదయం...

పేపరు చూస్తున్న రాజు ఆశ్చర్య చకితు డయ్యాడు.

"ఘరానా దొంగనోట్లు ముద్రిస్తున్న మధు మరియు మిస్. షీలా అనే యిద్దరు తమంతట తామే వచ్చి పోలీసులకు లొంగి పోయారు''అని పెద్ద అక్షరాల్లో ఫొటోలతోసహావున్న వార్తను చూశాడు రాజు. తన ప్రయత్నం ఫలించినందుకు ఒక క్షణం అతడు గర్వించాడు. తర్వాత మారి పోయిన తన స్నేహితుని తలచుకొని అతడు బాధగా నిట్టూర్చాడు.



# అమరప్రేమ

టి. సుబ్బారావు, I B. Sc.

తలుపుమీద దబదబ మోదిన చప్పుడైంది. నిద్రపోతున్న సుశీల ఉలిక్కిపడి లేచింది. తన నడుంమీద వున్న చిట్టిచేతిని నెమ్మదిగా తీసి, చప్పుడు చేయకుండా మంచంమీంచి దిగి, తలుపు తీసేసరికి ఒక్కసారిగ తూలుతూ సుశీలచేతులపై వాలిపోయాడు మూర్తి. సుశీలముఖం (ఒక్కసారిగ) మారిపోయింది. కళ్లు అశ్రుధారలు వర్షిస్తున్నాయి.

ఏమండీ! మళ్ళీ...మళ్ళీ... త్రాగారా! తడబడుతూ ప్రశ్నించింది. "ఠట్" అంటూ ఒక్కవూపుతో సుశీలను తోసి మంచంమీద వాలిపోయాడు మూర్తి. "ఎవడన్నాడు నేను తాగానని? నేను... త్రాగలేదు. అమృతంలేదూ, ... దాన్ని సేవించాను". నోటికొచ్చినట్లు వాగుతున్న మూర్తిని సుశీల బ్రతిమాలసాగింది. 'ఏమండీ! ఆ మంచంమీద చిట్టి పడుకుందండీ! దాన్ని లేపకండి, మీకు పుణ్యముంటుంది. లోపల గదిలో మీకు పక్కవేశాను. వెళ్ళి అక్కడ పడుకోండీ!' ఎందువల్లోకాని మూర్తి ఆమె ప్రార్థన నీసారి ఆలకించాడు. నెమ్మదిగా తూలుతూ లేచి లోపలిగదిలోకి వెళ్ళిపోయాడు. సుశీల తలుపు గడియవేసి లోపలి గదిగుమ్మం దగ్గరకువెళ్ళి చూసింది. మూర్తి మంచంమీద పడుకొని వున్నాడు. నిశ్శబ్దంగా నిట్టూర్చి ఆమె మంచంమీదకు వచ్చి కూర్చుంది. చీరచెరగామె అశ్రుధారల నరికట్టాలని నిష్ఫల యత్నం చేస్తోంది. ఆమె మన సయిదుసంవత్సరాల వెనక్కు పరుగెత్తింది.

"అవును. పెళ్ళయినకొత్తలో తామెంత ఆనందంగా జీవితం గడిపారు! తమ ఆనంద ఫలితం కాదా రెండేళ్ళచిట్టి! ఈ ఆనందాన్ని భగ్నం చేయడానికా అన్నట్లు, కొద్దిరోజులక్రితమే తమ జీవితంలో కేశవ్ ప్రవేశించాడు!!"

కేశవ్! ఆ పేరు తలుచుకోగానే ఆమె నేత్రాలరుణ వర్ణపూరితాలయ్యాయి. అగ్నిని వర్షించనారంభించాయి.

"కేశవ్‌ను తానెంత అభిమానించింది! అన్నయ్యగా ఆదరించింది!! చెల్లెలికా తనొసగిన ప్రతిఫలమేమిటి? సుగుణ సంపన్నుడని తాను మురిసిపోయే తన...తన...భర్తకు త్రాగుడు అలవాటు చేశాడు. అంతే! అతన్ని మళ్ళీ తన గడప తొక్కవద్దని శాసించింది. కాని...తన భర్త అలవాటును మాత్రం మాన్పించలేకపోయింది. ఈ

ఆలోచన ఆమె హృదిని కలచివేసింది. చీరచెరగుతో కళ్ళు తుడుచుకొంది. గడియారం 'ఠంగ్' మని మ్రోగింది ఆమె ఆలోచనలకు ఆనకట్ట కడుతూ! నిశ్శబ్దంగా నిట్టూర్చి ఆమె మంచం మీదకు జారింది.

తెల్లవారింది. మూర్తి కళ్ళు విప్పిచూశాడు. ఎదురుగాఉన్న గోడగడియారం 6-10 ని.లు చూపుతోంది. మంచంమీంచి దిగి కాఫీకోసం వంటింట్లోకి తొంగిచూచాడు. సుశీల దేవునిపటం ముందుంచుకుని కన్నీరు కారుస్తోంది. విసుగ్గా మూర్తి వెనుదిరిగాడు. 'ఆ దేవుడో పిచ్చాడు. వాణ్ణి యీ పిచ్చివాళ్ళారాధించడం ఏమిటో వొరగబెడతాడని. ఈ పిచ్చికసలు మందేలేదు.' తనకు తానే చెప్పుకుంటున్నట్లు మాట్లాడేస్తున్నాడు మూర్తి. "మందు...ఆ! మందు. నాకూ కావాలి...కాని యెలా! చేతిలో పైసాలేదే!" చటుక్కునలేచి పిచ్చెత్తిన్నట్లు మంచంకింద, టేబుల్ మీద వెతికాడు. పైసా కూడ దొరకలేదు. నిరాశగా నిట్టూర్చి, చివరి ఆశగ టేబిల్ సొరుగు లాగాడు. ఓమూలపడున్న చిన్న కవరు అతనిదృష్టి నాకర్షించింది. గబగబతీసి తేది చూశాడు. అయిదేళ్ళనాటి వుత్తరం అది. మరి తన కెందుకందలేదు? ఇక్కడెలా పడుంది? తలపంకించి, గబగబా చదవడం ప్రారంభించాడు.

మద్రాసు

ప్రియమైనమూర్తీ! 16-10-59

నిన్నేమని సంబోధించాలో నాకర్థం కావడం లేదు. మన మిద్దరం కలసి మూడేళ్ళు చదివామన్న మాటేకాని, నేను మనసువిప్పి మూడుమాటలు కూడా నీతో మాట్లాడలేకపోయాను. నేను విజయను. జ్ఞాపకం వచ్చా ననుకుంటాను.

మూర్తీ!

కన్నీళ్ళు వస్తున్నాయి. కాని నిగ్రహించుకోవాలని ప్రయత్నం చేస్తున్నాను. స్త్రీలు బేలహృదయ లనుకోవడం పొరపాటు. స్త్రీకూడ అనవసరంగా కన్నీరు కార్చదు. ముఖ్యంగా నేను...నీ వివాహశుభలేఖ అందింది. నాకు హృదయమంటూ ఒకటి వుంటే, దాన్నది ముక్కలుచేసింది మూర్తీ! ముక్కలు...చేసింది... నేనీ ఉత్తరం ఎంతబాధతో వ్రాస్తున్నానో అంతా చదివితే తెలుస్తుంది. నేను నిన్ను...ప్రేమించాను మూర్తీ! ...మనసారా... నిండుహృదయంతో ... ప్రేమించాను. నీలో ఐక్యమైపోవా లనుకున్నాను. కాని యీ దురదృష్టవంతురాలి కావిషయం నీతో చెప్పే అవకాశం కూడా లేకుండా చేశాడు భగవంతుడు. ఎన్నోమార్లావిషయం నీతో చెపుదా మనుకున్నాను. కాని స్త్రీ సహజమైనసిగ్గు చెప్పనిచ్చింది కాదు. నీవు నా హృదయం అర్థంచేసుకోగలవని మనస్ఫూర్తిగ భావించాను. కాని ఆ ఆశ నిన్నటితో తీరిపోయింది. నీవు మద్రాసు వీడిపోయే టప్పుడైనా నీతో మనసువిప్పి మాట్లాడాలని ఆశించాను. కాని నేనూళ్ళో లేనిసమయంలో నీవు వెళ్ళిపోతావని కలలోకూడా ఊహించలేదు. పోనీ ఆ విషయం! నేను విధిచే వంచింపబడ్డాను. నేనొక నిర్భాగ్యురాలను మూర్తీ! ... నిర్భాగ్యురాలను.

నీకు తెలుసో, తెలియదో కాని, తెలియదనే అనుకుంటాను, నా స్నేహితురాలు 'జయ'కూడా నిన్ను ప్రేమిస్తోంది. అంతకంటె 'కామిస్తోంది' అంటే బావుంటుందేమో! క్షమించు యీ మాట వాడినందుకు. స్త్రీ సహజమైన ఈర్ష్యవల్ల నేనిది వ్రాయలేదు. ఇది నిజం. ఆమె నీరూపాన్నిచూచి ఆకర్షితురాలైంది. ఆమెకీ అందింది నీ వివాహ శుభలేఖ. ఆమెపై నీ లేఖప్రభావా న్నూహించగలవా? ఊహించలేవు. నాకు తెలుసు. ఆమె నీపై ... పగ ... బట్టింది మూర్తీ? నిన్ను జీవిత సౌఖ్యానికే దూరంచేస్తానని ప్రతినబట్టింది. తిరస్కరింపబడిన స్త్రీ హృదయావేదన నీ కర్థంకాదు మూర్తీ! ఆమెను ప్రేమిస్తున్న నిర్భాగ్యుడు, ఆ

కేశవ్ ఆమెకు తోడునీడన్న విషయం నీకు తెలియదేమో! నేనొకటి నిన్ను హెచ్చరిస్తున్నాను. కేశవ్ విషపు పురుగు. అతనికి దూరంగవుండడం నీకు క్షేమకరం. లేనినాడు ... నే నూహించలేను మూర్తీ! నీలో పరిణామాన్ని నే నూహించుకోలేను.

నీ దాంపత్యజీవితం సుఖమయంగా సాగిపోవాలని నిండుహృదయంతో ఆకాంక్షిస్తున్నాను. నీ జీవితసహభాగిని, సుశీలకు నా అభివందనలు.

ప్రేమ అమరమైనది మూర్తీ! అది యేనాటికైనా త్యాగాన్నాశ్రయిస్తుంది కాని ద్వేషాన్ని కాదు. ఈ విషయం మరచిపోకు. నీకీ ఉత్తరం అందేటప్పటికి నా ఈ పాంచభౌతికదేహం అసూయాద్వేషాల కౌలవాలమైన యీ లోకాన్ని విడిచిపెడుతుంది. G...o...o...d....B....y....e.

ఎప్పటికీ నిన్ను నావానిగతలచే,

నీ 'విజయ'

ఈ వుత్తరం మూర్తి మనసుపై అమిత ప్రభావం చూపింది. 'సుశీలా !' గట్టిగా అరిచాడు. అదరిపడ్డ సుశీల తెరుగుతూన్న కూర వదలిపెట్టి గబగబా ఆ గది గుమ్మం దగ్గరగ వచ్చింది. నిర్ఘాంతపోయి అక్కడే నిలబడిపోయింది.

"ఆ ఉత్తరం ...మీరు...చూశారా !"

"చూశాను సుశీలా ! చూశాను". నెమ్మదిగా అడుగులువేస్తూ భార్యదగ్గరకు వెళ్ళాడు మూర్తి.

"ఈ ఉత్తరం అప్పుడే నాకెందు కివ్వలేదు ?" గట్టిగా ప్రశ్నించాడు. అతని కళ్ళల్లో ప్రజ్వలిస్తున్న కోపాని కామె అమితంగా భయపడిపోయింది. 'క్షమించండి. ఇవ్వకపోవడమే మంచిదనుకున్నాను' తడబడుతూ అనగలిగింది. 'అయ్యో ! సుశీలా !' తలపట్టుకు రోదిస్తున్నాడు మూర్తి. 'నేను నీచుడిని. మూర్ఖుడిని. నేనెందుకు బ్రతకాలి? ఎవరికోసం బ్రతకాలి? విజయప్రేమ గుర్తించలేకపోయాను. కేశవ్ దురాలోచన గుర్తించలేకపోయాను. నన్ను నేనే నాశనం చేసుకుంటున్నాననే విషయమే గుర్తించలేకపోయాను సుశీలా ! గుర్తించలేకపోయాను.' అపరిమితమైన బాధ త్వరలోనే అతని హృదయంపై తనప్రభావం చూపింది. స్పృహతప్పి పడిపోయిన భర్తశరీరంపై పడి రోదిస్తున్న సుశీల వెక్కివెక్కి ఏడుపు విన్పించడంతో వెనుదిరిగి చూచింది. గుమ్మందగ్గరొక స్త్రీ నిలబడి కన్నీరు కారుస్తోంది. 'మీరు...' ప్రశ్నార్థకంగా ఆగిపోయింది సుశీల. 'నేనమ్మా జయను. మీ జీవితాలను నాశనంచేసిన పాపిని ... నా ప్రతిన నెరవేర్చుకున్నానే కాని అది నన్నే సమూలంగా నాశనం చేస్తుందనుకోలేదు...నన్ను క్షమించగలవా సుశీలా ! భోరున యేడుస్తూ జయ వచ్చి మూర్తి పాదాలమీద వాలిపోయింది. సుశీల కేంచేయాలో తోచలేదు. గబుక్కునలేచి 'మీరిక్కడే వుండండి. వారి కీమధ్య తరచు గుండెనొప్పి వస్తోంది. వెళ్ళి డాక్టరుగారిని పిలుచుకొస్తాను'. సమాధానంకోసమైనాచూడకుండా పరిగెట్టింది సుశీల. పావుగంట గడిచింది. సుశీల రాలేదు. జయకాందుర్దా ఎక్కువైపోయింది. క్షణక్షణానికి మూర్తినాడిచూస్తోంది. నీరసంగా కొట్టుకుంటూన్న అతని నాడి ఆమె భయాన్నధికంచేసింది. హఠాత్తుగా అతని శరీరం చల్లబడిపోయింది. ఆ విషయం గుర్తించిన జయ 'మూర్తీ' అని పిచ్చికేక వేసి అతనిపై వాలిపోయింది. ఆమె మరి లేవలేదు.

లోపలి కడుగిడబోతున్న సుశీల ఆమె కేకవిని వెర్రిదానిలా నుంచుండిపోయింది. ఆమెతో వచ్చిన డాక్టరుగారు నిశ్చేష్టులై నిలబడిపోయారు.



# भारत की जवाहर ज्योति, —

# — बुझ गई जीवन ज्योति !

ए. राम कृष्णा रावु,
बि. एस. सी. (प्रथम)

१) स्वदेश की आशा ज्योति,
अन्य देशों की स्नेह ज्योति,
बाल बच्चों की प्रेम ज्योति,
अब नहीं है जवाहर ज्योति !

२) है लगता अब भी मन में,
है हम सब के बीच में,
भारत माँ का प्यारा लाल,
चला गया जवाहरलाल !

३) बहादुरी में, देश भक्ति में,
ममता सहित निर्मलता में,
कोई नहीं समान उनके,
पुलकित है भारत माँ इससे !

४) विश्वकवि रवींद्र बताते हैं,
कि "जवाहर में मूर्तिमान ऋतुराज है,
उनमें यौवन है, उल्लास है,
स्वतंत्रता के लिये निष्ठा अचल है !

५) कर्तव्य-पथ को हम कभी न भूलें,
आदेश जवाहर के पालन करें,
देश के लिये सर्वस्व अर्पण करें,
हर भारतीय यह कभी न भूलें !

# "शृंगनादम"

१) आंध्र के किसी एक गाँव में
आयी जीरा की कमी किसी जमाने में
सही दुगुनी सी पीडा हर एक ने
पर पूरा न किया वादा दाता ने ॥

२) बन बैठी यह जीवन समस्या
बढ गयी सी आज की समस्या
जान न सके कोई सोसइटियों के बारे में
मिल न पाया कहीं कुछ काले बाजार में ॥

३) आखिर लोगों ने देखा – व्यापारी बैठा
समझ गये उस को भगवान का बेटा
कहीं जीरा लाने भेजा प्रतिनिधि के रूप में
पहचान कर व्यापारी ने किया कर्तव्य के रूप में ॥

४) निकला व्यापारी "बेडा" में संतोष से
वापिस लौटा आखिर जीरा ले हर्ष से
गूँज उठा 'जीरा' 'जीरा'बार बार श्रृंगों में
बिकने लगा जीरा, मिट गया अकाल देश में ॥

५) तंग आये लोग उस आवाज से
कम हुआ उस का आदर कालांतर में
होने लगा वह अर्थ साधारण रूप में
"सिंगिनादम जीरा" की लोकोक्ति बनी लोक में ॥

यन्. श्रीनिवासाचार्युलु,
बी. एस. सी. (द्वि. व)

# CONGRATULATIONS



REV. FR. P. JOJAIAH, S. J.
Asst. Warden and Lecturer in Telugu
(1961 - 62)
Ordained Priest on 29 3-'65.



SAHITYA RATNA
K. RAJASESHAGIRI RAO, M. A
Hindi Dept., Andhra Loyola College,
who was awarded the Doctorate
by Agra University for his thesis,
"Folk Songs of Andhra Pradesh"



Old Boys at Saugar



III B. Sc. (C.B.Z.) Section 1



III B. Sc. (C.B.Z.) Section 2

# हमारा भारत

भारत हमारा है, भारत हमारा है ।
पुण्य भारत देश हमारा है ।
राम, कृष्ण पूज्य पूरुषों का देश है ।
प्यारा देश हमारा है ।।

गंगा, यमुना, कृष्ण, गोदावरी
विंध्य हिमालय बंगाल खाडी
काश्मीर नीलगिरि सुंदर पर्वतावृत
लसित कन्य कुमारी चरणामृत

पंद्रह अगस्त पुण्ण दिन है हमारा ।
तीन रंगों का झंडा पवित्र है हमारा ।
जन गण मन है गीत राष्ट्रीय हमारा ।
मयूर है राष्ट्रीय पक्षी हमारा ।।

जय जय बोलो अवतार पुरुषों की ।
जय जय बोलो भारत के वीरों की ।
जय जय बोलो भारत की सती नारियों की।
जय जय बोलो पुण्य भारत माता की ।।

पी. एल. एन. शास्त्रीं,
२ बी. काम.

## "गजल"



धनपत राज मेहता,
बी. एस. सी. (द्वितीय वर्ष)

न मुझको किसी से खिजा है,
न मुझको किसी से प्यार है ।
गम का मारा हुआ मैं,
मुझको गम से प्यार है ॥

प्यार लेकर मैं किसी का,
क्या खुशियाँ उसको दे सकूँगा ।
गम के झूले पर मैं लटका,
खुशियाँ न उसको दे सकूँगा ॥

गम ही मेरी जिंदगी है,
गम ही है मेरा तराना ।
गम की आहों में मैं उलझा,
गम ही है मेरा आसियाना ॥

गम के कारण मैं ने अपने,
अश्कों की अब आस ली ।
प्यार को न पा सका मैं
गम की मैं ने आस ली ॥

भूल जा मुझको यही कि,
मैं कभी भी था यहाँ,
खुशियों को न ले सका मैं,
गम का दरिया ले लिया ॥

ओं मेरे दिल के सितम,
मुझको उतना भास दे,
गम को मैं न भूल जाऊँ,
जब खुशी का एहसास हो ॥

# चिडियाँ

सूरज की चाल-चलन की सी है
चिडियों के जीवन का भ्रमण

पूरब में जब सूरज निकलता है
तभी उठ जाती हैं वे आकाश में
जाते समय कहती हैं बिदा के वाक्य
जैसे मानव अपनी संतान से कहता

सूरज की चाल-चलन की सी है
चिडियों के जीवन का भ्रमण ।।

उठती हैं एक साथ, गाती हैं एक साथ
इन में भेद भावना कोई नहीं हैं
और मानव से बढती इस दृष्टि में
चिल्लाना, लडाना वे नहीं जानती
कभी या कहीं वे एक साथ जाती हैं

सूरज की चाल-चलन की सी है
चिडियों के जीवन का भ्रमण ।।

जब दुनिया अंधकारमय होती है
चिडियाँ गीत गाती लौट आती हैं
जो मधुर मंजुल शब्द वे गाती हैं
जिस उत्कृष्ठ उत्कंठा से वे उडती हैं
देखो उसके होता हमको आनंद

सूरज की चाल-चलन की सी है
चिडियों के जीवन का भ्रमण ।।

घोंसलों में प्रतीक्षा में हैं वे संतान
चिल्लाती हैं अपने माँ-बाप को देखकर
गाती हैं तुतली-पुतली बातों में
और खाती हैं जो वे लायी हैं

किल्लारु हनुमंतराबु,
१ बी. एस. सी.

# हमारा देश

भारत देश हमारा है
हमें बहुत यह प्यारा है
अच्छे अच्छे खेत यहाँ हैं
फूल फलों से भरा हुआ है।

सुंदर देश हमारा है,
हमें बहुत यह प्यारा है।
जितना है आराम यहाँ,
मिल सकता है और कहाँ ?

हम सब इस के बच्चे हैं,
औ' वचन के सच्चे हैं;
यहीं हमारा काम बडा,
रहे देश का नाम बडा !

यम. शिवराम कृष्ण,
(पी. यु. सी.)

# विश्व शाँति

वि. अरुण कुमार,
द्वितीय वर्ष (बी. एस-सी )

विज्ञान से मानव की बुद्धि विकसित होती है। मानव बुद्धि के बल पर आज अणुशक्ति का प्रयोग कर रहा है। अणुशक्ति के द्वारा आज संसार का सर्वनाश हो रहा है। आज विश्व में शाँति नहीं है।

संघर्ष से विश्व में शाँति नहीं होती। समन्वय ही विश्वशाँति का आधार है। विभिन्न देशों की परिस्थितियों के परिशीलन से यहीं मलूम होता है कि दूसरे महायुद्ध का तो अंत हो गया है, लेकिन युद्ध के कारण ज्यों का त्यों बने हुए हैं। पाश्चात्य देशों के लोग भौतिक वादी हैं। वे विज्ञान में आगे बढ़ रहे हैं पर वे आध्यात्मिक दृष्टि से बहुत पीछे हैं। पूर्व देशों के लोग विज्ञान में पीछे पड गए हैं पर आध्यात्मिक जीवन में आगे बढे हुए हैं। इसलिये डाक्टर राधाकृष्णन कहते हैं कि पाश्चात्य लोगों को आध्यात्मिक जीवन अपनाना चाहिए और पूर्व लोगों को भौतिक जीवन अपनाना चहिये। तभी विश्व में शाँति विराजमान हो सकती है।

नैतिक विकास या आध्यात्मिक उन्नति का अर्थ है — मानवता की एकता का अनुभव। इस एकता की भावना को जब तमाम देशों के लोग महसूस करेंगे तभी मानव समाज में विश्व शाँति होगी। यही एकता की भावना विश्व की एकता की तरफ ले जायगी। आज हमें यह बात अच्छी तरह हृदयङ्गम कर लेनी चाहिये कि इस आटमबम् और स्फुटिनक के युग में हिंसा के द्वारा शाँति की स्थापना करने के लिए प्रयत्न करना हवा में मकान बनाने के समान है। क्यों कि हिंसा से प्रतिहिंसा बढेगी और उससे रक्तपात होगा। आज एक तरफ येंग्लो अमरीकन दल और दूसरी तरफ रूस चाइना दल अपने अपने प्रभाव की व्याप्ति और अपनी सैनिकशक्ति की अभिवृद्धि के लिए आपस में होड कर रहे हैं। इन

दोनों दलों के बीच आज भारत ऐसा शक्तिमान बन गया है जो दुनिया के तमाम राष्ट्रों के शाँतिप्रिय लोगों की दृष्टि को अपनी तरफ आकर्षित कर रहा है ।

आधुनिक युग विज्ञान का युग है । ज्यों ज्यों मानव का विकास होता, जाता है — उसकी बुद्धि भी बढ़ती जाती है । विज्ञान का एक महत्वपूर्ण आविष्कार अणुशक्ति है । यह मानव जाति के लिए विज्ञान का वरदान है । इस अणुशक्ति के द्वारा आज तक जो असाध्य प्रतीत हो रहे हैं — वे भी साध्य बन रहे हैं । मानव इस अणुशक्ति का सदुपयोग करना चाहिये । विज्ञान और धर्म, व्यक्ति और समष्टि के समन्वय से विश्व में शाँति होती है । धर्म के नाम पर आज विश्व में संघर्ष हो रहा है । हमें यह बात मन में सदा रखना है कि धर्म और मानव का परस्पर संबंध है । जब हम लोगों में मानवता की एकता की भावना बढ़ेगी तो हमारे विभिन्न धर्मों के आजकल की तरह वैमनस्य न होगा ।

विनोबाजी कहते हैं कि आज राजनीति का प्रभाव विज्ञान पर अधिक है । इसलिये विश्व का नाश हो रहा है । बाह्य प्रकृति की विजय से मनुष्य को तभी लाभ पहुँच सकता है जब वह अपनी आँतरिक का गुलाम न रहे । बाह्य - प्रकृति पर विजय पाने पर भी वह आँतरिक-प्रकृति का या अपने मनस्तत्वों का गुलाम बना रहे तो उसका वही परिणाम होगा जो आज वियतनाम, इन्दोनीशिया और अलजीरिया में हो रहा है । 'जियो और जीने दो' यही आधुनिक सभ्यता का सार है । इस पर विश्व का उज्वल भविष्य निर्भर है ।

# भारत के जवाहर

बी. श्री. रानडे,
(पी. यु. सी.)

बिजिली जैसी स्फूर्ति, घोर कर्मठता, सिद्धांत शूरता, महान त्याग, चट्टान। जैसी दृढता, और अत्यंत विनोदप्रियता; इन समस्त गुणों का एकत्र सामंजस्य यदि कहीं देखना था, तो वह स्वर्गीय नेहरूजी में देखने को मिला। जवाहर में जहाँ बुद्धि, महावीर, अशोक का राजसी ऐश्वर्य था वहाँ दयानंद, गांधी, भावे का संयम भी था। उन्होंने अपने जीवन के २६ वर्ष कारावास में बिताकर भारत को विदेशी शासन के पंजों से मुक्त किया और आजादी दिलायी।

उनका जन्म सन् १८८९ में प्रयाग के एक परिवार के यहाँ हुआ। अपना पालन-पोषण सुखी तथा आडंबरपूर्ण परिस्थिति में हुआ। नेहरूजी ने १९०५ में हैरो कालेज में प्रवेश किया। दो साल के बाद उन्होंने कैंब्रिज विश्वविद्यालय के ट्रिनटी कालेज में प्रवेश किया। यहाँ उन्होंने जंतु विज्ञान, वनस्पति विज्ञान तथा रसायन शास्त्र में बी. ए. पास किया। आपकी असाधारण प्रतिभा से प्रसन्न होकर बिना परीक्षा लिये ही आपको एम. ए. की उपाधि दी। तदनन्तर 'इनर टेमपल' में भर्ती हुये और बैरिस्टरी पास होकर वे भारत लौट आये।

उनका मन वकालत में नहीं था। भारत की आजादी के प्रति उनका हमेशा लक्ष्य था। भारतीय अंग्रेजों के हाथों में गुलाम थे। उनकी महान आत्मा कोई विशेष कार्य के लिये छटपटा रहीं थी। अतः आप वकालत छोडकर राजनीति में कूद पडे। उन्होंने अपने सभी राजनीतिक कार्य उत्साह तथा आशावादी भावना से किये। गांधीजी के विदेशी बहिष्कार और खिलाफत आंदोलन में उन्होंने खुलकर भाग लिया। १९२८ में आपने स्वाधीनता संघ (इंडियन लीग) की स्थापना की जिसका लक्ष्य पूर्ण स्वाधीनता प्राप्त करना

था। १९२९ में लाहौर किांग्रेस में पूर्ण स्वाधीनता का प्रस्ताव पास किया गया। वे कई बार कांग्रेस के सभापति बने और कई बार गिरफतार किये गये। देहरादून के जैल में ही "मेरी कहानी" और "विश्व इतिहास की झलक" लिखकर साहित्य की सराहनीय सेवा की। जब वे द्वितीय गोल मेज परिषद के लिये इंगलैंड गये तब उन्होंने, प्रतिष्ठित व्यक्तियों से मिलकर भारत के प्रति सहानुभूति उत्पन्न की। जब गांधीजी ने "भारत छोडो" प्रस्ताव पास किया तब नेहरू, आजाद जैसे कई देशभक्त गिरफ्तार किये गये। अंत में जब १९४६ भारत स्वतंत्र हुआ तब आपने ऐतिहासिक लालकिला में एक प्रभावशाली तथा सरल भाषण दिया। वे भारत के प्रथम प्रधान मंत्री बने।

उन्हें 'भारत रत्न' जैसा महान् पुरस्कार भारत सरकार से मिला। प्रथम एसियाई देशों का सम्मेलन बुलाकर आप समस्त एशिया के नेता बन चुके थे। भारत सरकार के पंचवर्षीय योजनाओं की स्थापना में आपका बडा हाथ था। आपने विदेशों की सैर करके भारत और विदेशों के बीच अच्छे संबंध स्थापित किये। आपने सब प्रकार की गुटवंदी से अलग रहकर सामग्र मानव जाति के कल्याण तथा समानता के अधिकार प्राप्त करने की चेष्ठा की। वे बच्चों के प्रति अपार प्रेम दिखाते थे, इसलिये उनके स्मारक के लिये उनका जन्म दिन 'बाल दिन' कहला जाता है। वे भारत - पाकिस्तान मिलता के लिये सदा प्रयत्न करते थे। जब अक्टोबर २९६२ में चीनियों ने लडाख में अधिकार ज़माया तब उन्होंने भारतीयों को सचेत किया और हिम्मत बंधाकर भारतीय सेना ने चीनियों को अपनी मातृभूमि से हटा दिया।

वे जनवरी १९६४ में भुवनेश्वर के गोपबधनगर में कांग्रेस सभा में भाग लेते थे तब उनकी तंदुरस्ती अचानक बिगड गयी। २३ मई १९६४ को देहरादून आराम के लिये गए। जब २६ मई १६९४ को वे नयी दिल्ली लौट आए तब वे बहुत उत्साह दिखाई पडते थे। २६ मई १९६४ में दो पहर कें दो बजे वे इस दुनिया से स्वर्ग यात्रा के लिए गये। इस खबर से सारी दुनिया शोकसागर में डूब पडी, मानो कोई बडी दुर्घटना हुई। "विधि को भी दया नहीं आयी"। भारत के प्यारे जवाहर सदा के लिये चले गये। उनकी काया सिर्फ चली गयी मगर उनकी आत्मा भारत में अमिट रहेगी। उनके देहांत से भारत के उच्च नायकों में एक जगह खाली है। जो सैकडो सालों तक भरी नहीं जाने की संभावना है। नये व प्रभावशाली प्रधान मंत्री शास्त्रीजी ने कहा, "यदि हम स्वर्गीय नेहरूजी का उचित रूप में स्मरण करना चाहते है तो हमें उनके महान सिद्धांतों तथा आदर्शों को कार्यों में परिणत करना चाहिये।

# LIST OF EXCHANGES 1964 - 65

| | | |
|---|---|---|
| 1. | St. Aloysius, College, | Mangalore. |
| 2. | St. Albert's College, | Ernakulam. |
| 3. | Andhra Christian College, | Guntur. |
| 4. | Campion High School, | Tiruchirapalli. |
| 5. | St. Francis Xavier's High School, | Tuticorin. |
| 6. | St. Gabriel s Higher Secondary School | Kazipet. |
| 7. | The Hindu College, | Guntur. |
| 8. | The Hindu College, | Machilipatnam. |
| 9. | Holy Cross College, | Tiruchirapalli. |
| 10. | St. Paul's Regional Seminary, | Tiruchirapalli-I. |
| 11. | St. Joseph's Boys High School, | Calicut. |
| 12. | St. Joseph's College, | Davagiri, Calicut. |
| 13. | St. Joseph's H. S. School, | Trivendram. |
| 14. | St. Joseph's Apostolic Seminary, | Kerala. |
| 15. | St. Joseph's Interdiocesan Seminary, | Mangalore. |
| 16. | St. Joseph's College, | Tiruchirapalli. |
| 17. | St. Joseph's College, | Bangalore. |
| 18. | St. Joseph's Convent, | Guntur. |
| 19. | The Maharajah's College, | Vizianagram. |
| 20. | Mar Ivanios College, | Bethany Hills. |
| 21. | St. Mary's High School, | Madurai. |
| 22. | Mount Carmel College, | Bangalore. |
| 23. | St. Paul's High Scool, | Phirangipuram. |
| 24. | St. Thome High School, | Madras-4. |
| 25. | Madras Loyola College, | Madras. |
| 26. | Stella Maris College, | Madras. |
| 27. | The Sacred Heart College, | Thevara |
| 28. | The Sacred Heart High School, | Tiruchirapalli-4. |
| 29. | Sacred Heart Hostel & Boarding, | Tiruchirapalli. |

30. Sophia College, Bombay.
31. Subbaraya & Narayana College, Narasaraopet.
32. V. R. S & Y. R. N. College, Chirala.
33. St. Xavier's College, Palayamkottai.
34. St. Xavier's College, Ahamedabad.
35. The Government Training College, Nellore.
36. The P. B. N. College, Nidubrolu.
37. Rangaraya Medical College, Kakinada.
38. E. C. K. Magazine, Kakinada.
39. Sir C. R. Reddy College, Eluru.
40. St Mary's High School, Dindigul.
41. St. Francis de Sales College, Nagpur.
42. A. M. A. L. College, Anakapalli.
43. St. Xavier (The Blue & Gold) Jaipur.
44. Maris Stella College, Vijayawada-8.
45. St. Teresa's College, Ernakulam.

★

1965